


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి బుధవారం 24 నవంబరు 2021 సంపుటి : 03 సంచిక : 94 పేజీలు : 4 వెల : రూ


## త్వరలో 180 భారత్ గౌరవ్ రైళ్ళు : రైల్వే మంత్రి




న్యూఢిల్లీ : పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కొత్తగా 180 భారత్ గౌరవ్ రైళ్ళను ప్రారంభించాలని ప్రభుత్వం యోచిస్తోందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ మంగళవారం చెప్పారు. ఈ రైల్వే సేవల నిర్వహణ బాధ్యతలను చేపట్టేందుకు దరఖాస్తులను ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ రైళ్ళ కోసం 3,033 బోగీలను గుర్తించినట్లు చెప్పారు. ఓ వార్తా సంస్థ మంగళవారం తెలిపిన వివరాల ప్రకారం, భారత్ గౌరవ్ రైళ్ళ కోసం 3,033 బోగీలను గుర్తించినట్లు అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ రైళ్ళ నిర్వహణ కోసం దరఖాస్తుల స్వీకరణ మంగళవారం ప్రారంభమైందని చెప్పారు. ఈ పథకానికి మంచి స్పందన లభిస్తోందన్నారు. ఈ బోగీలను ఆధునికీకరించి, రైళ్ళను నడుపుతారని చెప్పారు. పార్కింగ్, మెయింటెనెన్స్, ఇతర సదుపాయాల విషయంలో రైల్వేలు సహాయపడతాయని చెప్పారు. పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఈ రైళ్ళను ప్రవేశపెట్టబోతున్నామన్నారు. రామాయణ్ ప్రత్యేక రైళ్ళలోని సిబ్బంది కాషాయ వస్త్రాలు ధరించడంపై వెల్లువెత్తిన నిరసనను ప్రస్తావించినపుడు అశ్విని వైష్ణవ్ స్పందిస్తూ, దీని నుంచి తాము గుణపాఠం నేర్చుకున్నామని చెప్పారు. సంస్కృతికి సంబంధించిన అంశాల్లో అనేక సున్నితమైన విషయాలు ఉంటాయన్నారు. డిజైనింగ్, ఆహారం, వస్త్రధారణ, ఇతర విషయాల్లో చాలా జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. రాయాయణ్ ప్రత్యేక రైళ్ళలో సర్వింగ్ స్టాఫ్ కాషాయ వస్త్రాలు ధరించాలనే నిబంధనను రైల్వే శాఖ ఉపసంహరించిన సంగతి తెలిసిందే.

## కులగణన డిమాండ్‌కు మద్దతు పలుకుతున్నాం: సీఎం జగన్



అమరావతి: 1931లో కులపరమైన జనాభా గణన జరిగిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. 90 ఏళ్లుగా కులపరమైన జనాభా లెక్కలు లేవని అన్నారు. ఏపీ అసెంబ్లీ నాలుగో రోజు సమావేశాల్లో భాగంగా సీఎం వైఎస్ జగన్ కులాల వారీగా బీసీ జనగణన అంశంపై మంగళవారం ప్రసంగించారు. దేశంలో బీసీల జనాభా 52 శాతమని పేర్కొన్నారు. వెనకబాటుతనం తెలుసుకోవాలంటే లెక్కలు అవసరమని సీఎం స్పష్టం చేశారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత కులగణన జరగలేదని తెలిపారు. కేంద్రానికి అనేక ప్రతిపాదనలు పంపామని గుర్తుచేశారు. కులగణన డిమాండ్‌కు తాము మద్దతు తెలుపుతున్నామని సీఎం జగన్ చెప్పారు.బీసీలంటే బ్యాక్‌వర్డ్ క్లాస్ కాదు.. బ్యాక్ బోన్ క్లాస్ అని సీఎం జగన్ తెలిపారు. బీసీలను రాజకీయంగా, ఆర్థికంగా పైకి తెస్తున్నామని, ఈ రెండున్నరేళ్లలో ఎన్నో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. బీసీ కులగణన జరిగితే మరింత వెసులుబాటు కలుగుతుందని అన్నారు. కులగణన చేయాలని కేంద్రాన్ని కోరుతూ తీర్మానం చేస్తున్నట్లు సీఎం జగన్ తెలిపారు.నాటి నుంచి బీసీల జనాభా అందాజుగా లెక్కిస్తున్నారు తప్ప కచ్చితమైన లెక్కలేదని తెలిపారు. దశాబ్దాలుగా సామాజికంగా, ఆర్థికంగా బీసీలను ఎదగనివ్వడం లేదని అన్నారు. బీసీల ఎంతమంది ఉన్నారని తెలిస్తేనే వారికి న్యాయం చేయగలుగుతామని అన్నారు. బీసీల లెక్కలు తేలితే ప్రభుత్వానికి స్పష్టత వస్తుందని సీఎం తెలిపారు. జనగణన లేకపోవడంతో బీసీలు వెనకబడిపోయారని సీఎం అన్నారు. అందుకోసమే జనగణన చేయాలని సభ ద్వారా తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తున్నామని సీఎం జగన్ స్పష్టం చేశారు.బీసీలను సామాజికంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని సీఎం చెప్పారు. టీడీపీ హయాంలో ఓట్ల వారీగా కులాలను విభజించారని అన్నారు. తమ పాలనలో ఎక్కడ కూడా లంచాలు లేవని, అవినీతి లేదని తెలిపారు. గ్రామ సచివాలయాల ద్వారా గొప్ప వ్యవస్థను తీసుకొచ్చామని సీఎం అన్నారు. అడుగడుగునా సామాజిక న్యాయం కనపడేలా చేశామని తెలిపారు.టీడీపీ పాలనలో రాజ్యసభకు ఒక్క బీసీని కూడా పంపిచలేదని సీఎం జగన్ అన్నారు. నామినేటెడ్ పదవుల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించామని తెలిపారు. మున్సిపల్ ఛైర్మన్ పదవుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 67 శాతం ఇచ్చామని చెప్పారు. జడ్పీ ఛైర్మన్ పదవుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 69 శాతం ఇచ్చామని సీఎం పేర్కొన్నారు. 13 మేయర్ పదవుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 92 శాతం ఇచ్చామని తెలిపారు. ప్రభుత్వ కార్పొరేషన్లలో 137 నామినేటెడ్ ఛైర్మన్ల పదవుల్లో బీసీలకు 53 ఇచ్చామని సీఎం తెలిపారు.

## కొండపల్లి చైర్‌పర్సన్ ఎన్నిక వాయిదాపై చంద్రబాబు ఆగ్రహం



అమరావతి: కొండపల్లి చైర్‌పర్సన్ ఎన్నిక వాయిదాపై టీడీపీ అధినేత చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో అసలు ప్రజాస్వామ్యం ఉందా? అని ప్రశ్నించారు. విధ్వంసం సృష్టించి... ఎన్నిక వాయిదా వేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనన్నారు. ఎన్నిక నిర్వహించడం చేతగాకపోతే ఎస్ఈసీ, డీజీపీ పదవి నుంచి తప్పుకోవాలన్నారు. ఎన్నికను అడ్డుకునే బదులు అధికారపార్టీ వారినే చైర్మన్‌గా నియమించుకోవాలన్నారు. భయభ్రాంతులకు గురిచేసి టీడీపీ సభ్యులను లోబర్చుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. సంబంధం లేని వ్యక్తులు మారణాయుధాలతో హల్ చల్ చేస్తున్నా... అక్కడే ఉన్న పోలీసులు చోద్యం చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ సభ్యులు క్రమశిక్షణ, ఓర్పుతో వ్యవహరిస్తున్నారని, తమ సహనాన్ని చేతగానితనంగా పరిగణించొద్దన్నారు. ఎన్నిక నిర్వహించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని చంద్రబాబు అన్నారు.

### కొండపల్లి మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికపై


## ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు

అమరావతి: కొండపల్లి మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికకు సంబంధించి ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎన్నిక బుధవారం నిర్వహించాలని న్యాయస్థానం ఆదేశించింది. కొండపల్లి మున్సిపల్ ఎన్నికపై లంచ్ మోషన్ పిటిషన్ విచారణ సందర్భంగా హైకోర్టు సీరియస్ అయింది. మధ్నాహ్నం 2:15 గంటలకు విజయవాడ సీపీ.. కొండపల్లి మున్సిపల్ కమిషనర్ హాజరుకావాలని ఆదేశాలు జారీ చేసింది. తాము ఆదేశించినప్పటికీ ఎన్నిక ఎందుకు నిర్వహించలేకపోయారని ప్రశ్నించింది. బుధవారం ఉదయం ఎన్నిక నిర్వహించి తీరాల్సిందేనని న్యాయస్థానం స్పష్టం చేస్తూ.. ఈ మేరకు నోటిఫికేషన్ ఇవ్వాల్సిందిగా రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. అలాగే ఎన్నికైన అభ్యర్థులకు పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని విజయవాడ సీపీని హైకోర్టు ఆదేశించింది.



## దేశంలో పెట్రోల్, డీజిల్ వాహనాల బ్యాన్..!

### నితిన్ గడ్కరీ క్లారిటీ!



న్యూఢిల్లీ: కేంద్ర రోడ్డు రవాణా & రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ నేడు జరిగిన ఒక వర్చువల్ కార్యక్రమంలో మాట్లాడుతూ.. దేశంలో పెట్రోల్, డీజిల్ వాహనల రిజిస్ట్రేషలు నిలిపివేయడం లేదని, కేవలం ఎలక్ట్రిక్ వాహనాలను ఇథనాల్, గ్రీన్ హైడ్రోజన్ వంటి ప్రత్యామ్నాయ వాహనాలను కొనుగోలు చేయడానికి అమ్మకాలను ప్రోత్సాహిస్తున్నట్లు గడ్కరీ తెలిపారు. అలాగే, విమానయాన ఇంధనంలో 50 శాతం ఇథనాల్ వాడకాన్ని ప్రోత్సహించడానికి కూడా ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల నుంచి మంచి స్పందన వస్తున్నందున ఈవీల అమ్మకాలు పెరిగాయని రోడ్డు రవాణా, రహదారుల మంత్రి తెలిపారు. ''వేము ఎలక్ట్రిక్ వాహనాలు తప్పనిసరి చేయాల్సిన అవసరం లేదని నేను భావిస్తున్నాను" అని గడ్కరీ అన్నారు. దేశంలో 250 పైగా స్టార్టప్‌లు ఎలక్ట్రిక్-వాహనాల అభివృద్ధి కోసం పనిచేస్తున్నాయని, దీంతో ఈవీల తయారీ ఖర్చు తగ్గుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. గ్రీన్ హైడ్రోజన్ భవిష్యత్తు అని పేర్కొన్న ఆయన.. వచ్చే నెలలో ఒక హైడ్రోజన్ కారు కొనబోతున్నట్లు కూడా నితిన్ గడ్కరీ తెలిపారు. 2019లో దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలను ప్రోత్సహించడానికి 2025 నాటికి ఎలక్ట్రిక్ త్రిచక్ర వాహనాలు, ద్విచక్ర వాహనాల వాడకాన్ని నిషేదించే ఒక ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వం ముందుకు తీసుకొచ్చింది. అయితే, ఆటో మొబైల్ కంపెనీలు ఈ ప్రతిపాదనపై తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తూ.. పెట్రోల్, డీజిల్ వాహనాల వినియోగంపై నిషేధం వల్ల గ్రీన్ ఎనర్జి వాహనాల అమ్మకాలు పెరగవని పేర్కొన్నాయి. 2030 నాటికి అనేక దేశాలు ఐసీఈ వాహనాలను నిషేదిస్తుండటంతో.. భారత్ మాత్రం ప్రస్తుతానికి ఆ వైపు ఆలోచనలు ఏవి చేయడం లేదని ఆయన తెలిపారు. అయితే, వివిధ ప్రోత్సాహకాలు, పథకాలను అందించడం ద్వారా ఆటోమొబైల్స్ అమ్మకాల్లో గ్రీన్ ఎనర్జి వాహనాల శాతాన్ని పెంచడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఫేమ్ 2 విధానం కింద సబ్సిడీలను అందిస్తున్నప్పటికీ, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు కూడా భారీ ప్రయోజనాలను అందించడంతో ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు పెరుగుతున్నాయి.

## సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వచ్చిన గవర్నర్ బిశ్వభూషణ్



అమరావతి: ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఈరోజు హైదరాబాద్ నుండి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఢిల్లీ టూర్ అనంతరం ఈనెల 15న కరోనావైరస్ బారిన పడిన గవర్నర్ బిశ్వభూషణ్.. హైదరాబాద్‌లోని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటరాలజీ ఆస్పత్రిలో చికిత్స తీసుకున్న విషయం తెలిసిందే.తాజాగా.. గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ కరోనా నుంచి పూర్తిగా కోలుకొని.. సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ఏపీకి బయలుదేరి వెళ్లారు. ఈ క్రమంలో.. ఏపీ అధికారులు ఎయిర్‌పోర్టులో ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఆ తర్వాత.. గన్నవరం నుండి విజయవాడలోని రాజ్‌భనవన్‌కు గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ బయలుదేరి వెళ్లారు.

### శాసన మండలిని కొనసాగిస్తూ

## ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఏపీ అసెంబ్లీ నాలుగో రోజు సమావేశాల్లో భాగంగా శాసన మండలి రద్దు తీర్మానాన్ని వెనక్కి తీసుకుంది. మండలి రద్దు ఉపసంహరణ తీర్మానాన్ని శాసనసభ వ్యవహారాల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సభలో మంగళవారం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలి రద్దు నిర్ణయం తర్వాత సందిగ్ధత నెలకొందని తెలిపారు. దానిని తొలగించేందుకు మండలిని కొనసాగించాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు.గతంలో ఎన్టీఆర్ ప్రభుత్వం రద్దు చేసిన మండలిని.. దివంతగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పునరుద్ధరించారని తెలిపారు. 2019లో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ చారితాత్మక నిర్ణయాలు చట్టరూపం దాల్చాలనే ఉద్దేశంతో ఉండగా ఆలస్యం జరుగుతూ వచ్చిందని తెలిపారు. అయితే 27 జనవరి 2020 అప్పటి పరిస్థితులను బట్టి మండలి రద్దు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఇక కొన్ని రాష్ట్రాల్లో మండలి లేదని, మరి కొన్ని రాష్ట్రాల్లో రద్దు చేయపబడిందని బుగ్గన పేర్కొన్నారు.

## గిరిజన ప్రాంతాల్లోని సమస్యల్ని వెంటనే పరిష్కరించాలి: సీఎం జగన్



అమరావతి: గిరిజన ఎమ్మెల్యేల నియోజక వర్గాల్లో అభివృద్ధిపనులు, స్థానిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ.. డిప్యూటి సీఎం పుష్పశ్రీవాణి, గిరిజన ఎమ్మెల్యేలు పీడిక రాజన్న దొర, తెల్లం బాలరాజు, విశ్వసరాయి కళావతి, తదితరులు శాసన సభలోని కార్యాలయంలో.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు. దీనిపై స్పందించిన సీఎం జగన్.. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన అన్నిచర్యలు తీసుకోవాలని సీఎంవో అధికారును ఆదేశించారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణానికి సంబంధించిన అంశాలు, కరోనా సమయంలో ఆగిపోయిన రోడ్ల నిర్మాణం,ఎత్తైన కొండ ప్రాంతాల్లో నిర్మిస్తున్న రహదారులను మెషిన్స్ ద్వారా చేయడానికి అవసరమైన అనుమతులు, కొండ ప్రాంతాల్లోకి వెళ్లేందుకు అవసరమైన రైస్ వ్యాన్స్, మెరుగైన ఇంటర్నెట్ సౌకర్యం వంటి పలు అంశాలను సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్లారు.అదేవిధంగా... జీవో నంబర్ 3 పై న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ అధికారులను సూచించారు. షెడ్యూల్డ్ ఏరియాలో చేర్చని గ్రామాలను కూడా చేర్చడం కొరకు.. రానున్న అసెంబ్లీలో సమావేశాలలో తీర్మానం చేయనున్నట్లు సీఎం జగన్ వెల్లడించారు. కాగా, గిరిజన ప్రాంతాల్లోని సమస్యలన్నింటిని వెంటనే పరిష్కరించాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.

## నూతన ఎమ్మెల్సీల ప్రమాణస్వీకారం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో నూతనంగా ఎన్నికైన ముగ్గురు సభ్యులు ఎమ్మెల్సీలుగా మంగళవారం ప్రమాణస్వీకారం చేశారు. వైఎస్సార్‌సీపీ తరపున ఎన్నికైన సభ్యులు చిన్న గోవిందరెడ్డి, ఇషాక్ బాషా, పాలవలస విక్రాంత్ వర్మ ఎమ్మెల్సీలుగా ప్రమాణం చేశారు. ఛైర్మన్ మోషేన్ రాజు ఎమ్మెల్సీలతో ప్రమాణ స్వీకారం చేయించారు. శాసనసభ్యుల కోటాలోని మూడు ఎమ్మెల్సీ స్థానాలను వైఎస్సార్‌సీపీ ఏకగ్రీవంగా గెలుచుకున్న సంగతి తెలిసిందే.

# సంపాదకీయం

బుధవారం 24 నవంబరు 2021

## పొల్యూషన్ కు సొల్యూషన్ ఏమిటి?

దేశ పరిపాలన కేంద్రంగా ఉన్న ఢిల్లీలో వాయు కాలుష్యం అంతకంతకు పెరుగుతోంది. లక్షలాది వాహనాలు, పరిశ్రమల వల్లే ఉత్పన్నమయ్యే ప్రమాదకరమైన విషవాయువుల బారిన జనం పడుతుంటే ఏం చేస్తున్నారని సుప్రీం కోర్టు ఇటీవల ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇంతటి ప్రమాదకరమైన పరిస్థితులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరించడంపై సీరియస్ అయింది. అంతే కాదు?.ఢిల్లీలో సాధారణ ప్రజలు విషవాయువులు పీలుస్తుంటే.. ఫైవ్ స్టార్ హోటళ్లలో ఉండేవాళ్లు రైతులపై నెట్టేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించింది. కాలుష్యానికి కారణం రైతులను చూపిస్తున్నారని , కాని దీపావళి 10 రోజుల తరవాత కూడా ఢిల్లీలో టపాసులు ఎలా పేలుతున్నాయిని సీజేఐ రమణ ప్రశ్నిచారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఢిల్లీలో ఇలాంటి పరిస్థితి తలెత్తిందన్నారు. పొల్యూషన్‌కి సొల్యూషన్ వెదకకుండా ? కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు నిందలు వేసుకోవడం మానుకోవాలని ఆదేశించింది. పొల్యూషన్ వల్ల తలెత్తే సమస్యలపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేయడంతో సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వివరణ ఇచ్చారు. అయినా సంతృప్తి చెందని సుప్రీంకోర్టు.. అధికారులకు అన్ని కార్లు అవసరం లేదని , ఉన్నతాధికారులు ప్రభుత్వ రవాణాను ఉపయోగిస్తే మంచిదంటూ సూచన చేసింది. కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లో 100 శాతం సిబ్బంది ఈ పరిస్థితుల్లో పనిచేయడం అవసరమా ? అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. 50 శాతం ఉద్యోగులతో పనిచేయిస్తే బాగుంటుందని సలహా ఇచ్చింది. నవంబర్ 21 వరకు వాతావరణ మార్పుల కారణంగా ఢిల్లీలో కాలుష్యం తగ్గే అవకాశముందని సొలిసిటన్ జనరల్ చెప్పడంపై కూడా సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అప్పటివరకు కోర్టు ప్రేక్షకపాత్ర పోషిస్తూ కూర్చొదని స్పష్టం చేసింది. ఇదిలావుంటే, ఇక్కడ వాయు కాలుష్యానికి.. పంజాబ్, హర్యానా సహా పాకిస్థాన్ నుంచి వెలువడుతున్న పొగ కూడా కారణమేనని.. అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ–నాసా అంచనా వేసింది. నగరంలో పరిశ్రమలు, వాహన కాలుష్యానికి ఈ పొగతోడైనట్లు ఉపగ్రహ ఛాయాచిత్రాల ద్వారా వెల్లడైందని తెలిపింది. ఈ కాలుష్యం కారణంగా నగర ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొంది. ఏటా నవంబరు, డిసెంబరు నెలల్లో కాలుష్యం భారీస్థాయిలో నమోదవుతోందని నాసా వెల్లడించింది. ఢిల్లీ వాయు కాలుష్యానికి పరిశ్రమలు, వాహనాల నుంచి వెలువడే పొగ, పొరుగు రాష్ట్రాల రైతులు కాల్చే పంట వ్యర్థాలు, బాణసంచా కాల్చడం లాంటివి కారణమని తెలిపింది. విజిబుల్ 'ఇన్‌ఫ్రారెడ్ ఇమేజింగ్ రేడియో మీటర్ సూట్' ద్వారా.. ఈ నెల 11 నాటి పరిస్థితిని నాసా పరిశీలించింది. షువామీ ఎంపీపీ శాటిలైట్ ద్వారా ఫొటోలు తీసింది. పంజాబ్, హర్యానాలో పంట వ్యర్థాలను కాల్చడంతో భారీగా పొగ ఢిల్లీవైపు మళ్లి.. మరింత కాలుష్యం ఏర్పడటానికి కారణమవుతోందని నాసా పేర్కొంది. ఢిల్లీలో కాలుష్యానికి పాకిస్థాన్ సైతం కారణమని నాసా గుర్తించింది. ఉత్తర పాకిస్థాన్‌లో పంట వ్యర్థాలను కాల్చడం వల్ల బారీగా వెలువడుతున్న పొగ కూడా ఈ కాలుష్యం పెరుగుదలకు కారణమని తెలిపింది. ఈ కాలుష్యంతో మనుషుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉన్నట్టు వెల్లడించింది. పొగ కారణంగా ఈ నెల 11న దాదాపు 2.2 కోట్ల మంది తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని నాసా మార్షల్ స్పేస్ ఫ్లైట్ సెంటర్ శాస్త్రవేత్త పవన్ గుప్తా పేర్కొన్నారు. ఈ నెల 12న దాని ప్రభావం మరింత ఎక్కువగా ఉన్నట్టు అభిప్రాయపడ్డారు. థార్ ఎడారి నుంచి కొట్టుకొచ్చిన దుమ్ము, ధూళి, వాహన, నిర్మాణ, టపాసుల కాలుష్యం సైతం తీవ్రతకు కారణమైనట్టు వెల్లడించారు. ఢిల్లీలోని సెన్సార్లు ఈ నెలలో చాలా సందర్భాల్లో క్యూబిక్ మీటరుకు 400 మైక్రో గ్రాములకు మించి పీఎం 2.5, పీఎం 10 స్థాయులు నమోదు చేశాయని నాసా తెలిపింది. ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫారసు చేసిన క్యూబిక్ మీటరుకు 15 మైక్రో గ్రాముల కంటే ఎక్కువ అని వివరించింది.

# కుప్పం పాఠాలు నేర్చుకోని తమ్ముళ్లు

తిరుపతి, నవంబర్ 23, (న్యూస్ పల్స్) ఏపీలో ఏ ఎన్నిక జరిగినా టీడీపీకి పరాభవం మాములు విషయంగా మారిపోయింది. రాజకీయాలు అన్న తర్వాత గెలుపోటములు మాములే. అయితే ఓ ఎన్నికలో పరాభవం ఎదురైతే.. తరువాత జరిగే ఎన్నికల్లో పుంజుకోవాలని ఏ రాజకీయ పార్టీ అయినా భావిస్తుంది. ఈ మేరకు వ్యూహాలకు పదును పెట్టి ప్రత్యర్థిపై పోటీకి సై అంటుంది. కానీ ఏపీలో ప్రతిపక్ష టీడీపీ మాత్రం ఓటములను సీరియస్‌గా తీసుకున్న దాఖలాలు కనిపించడంలేదు. 2019 అసెంబ్లీ ఎన్నికలు మొదలు.. ఇప్పటి లోకల్ బాడీ ఎన్నికల వరకు గత రెండున్నరేళ్లలో జరిగిన ఏ ఎన్నికలోనూ టీడీపీ 'ఇది నా గెలుపు' అనుకునే విధంగా విజయం సాధించలేదు. అయితే కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలు అన్నట్లు టీడీపీ ఓటమికి కూడా సవాలక్ష కారణాలు ఉండొచ్చు. ఇందులో ముఖ్యమైనది చంద్రబాబు వ్యూహం. సాధారణంగా వ్యూహాలు రచించడంలో బాబు దిట్ట అంటూ టీడీపీ నేతలు గొప్పలు చెప్తుంటారు. పైగా 'ఫార్టీ ఇయర్స్ ఇండస్ట్రీ' కూడా కావడంతో బాబు వ్యూహాల విషయంలో కొందరికి అపార నమ్మకం ఉంది. కానీ గత రెండున్నరేళ్లలో టీడీపీ ఓటములను పరిశీలిస్తే.. చంద్రబాబు వ్యూహాలు పారడం లేదు అని ఎవరైనా ఇట్టే చెప్పేస్తారు. ఏపీలో అధికార పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని భ్రమల్లో బతుకుతుండటమే దీనికి కారణమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అన్ని ఓటములు ఓ లెక్క.. సొంత నియోజకవర్గం కుప్పంలో ఓటమి మరో లెక్క అన్నట్లు టీడీపీ పరిస్థితి దయనీయంగా తయారైంది. కుప్పంలో ఓటమి చూసైనా చంద్రబాబు మారాలని టీడీపీ నేతలే చెప్తున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. కుప్పంలో గతంలో పంచాయతీలు, పరిషత్‌లలో ఓడినప్పుడే చంద్రబాబు జాగ్రత్త పడాల్సింది. ఇప్పుడు మున్సిపాలిటీ కూడా పోయిన తర్వాత ఆయన చేయగలిగిందేమీ లేదు. అసలు కుప్పం మున్సిపాలిటీని దాని మానాన దాన్ని వదిలేసి ఉంటే బాగుండేది. అంతగా ప్రచారం చేయాల్సి వస్తే తనయుడు లోకేష్‌ను పంపి ఊరుకుంటే సరిపోయేది. కానీ 25 వార్డులు ఉండే మున్సిపాలిటీ కోసం స్వయంగా చంద్రబాబు రంగంలోకి దిగి హైప్ క్రియేట్ చేశారు. చంద్రబాబే రంగంలోకి దిగాక అధికార పార్టీ ఊరికే ఊరుకుంటుందా.. తమ మంత్రులను అక్కడకు పంపి ప్రతిపక్షంపై ఎదురుదాడికి దిగింది. కుప్పం మున్సిపాలిటీ గెలవడాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఫలితం సాధించింది. దీంతో టీడీపీకి దిమ్మతిరిగే ఫలితం వచ్చింది. గత రెండున్నరేళ్లలో ఎన్నో ఎన్నికల్లో ఓడిపోయిన టీడీపీ.. అసలు కుప్పం మున్సిపాలిటీ ఎన్నికలలో పాల్గొనకుండా బహిష్కరించి ఉంటే కొంచెమన్నా పరువు నిలబడేది. ఇప్పుడు కుప్పంలో ఓటమిపాలు కావడంతో టీడీపీ క్యాడర్‌లో నైతిక స్థైర్యం దెబ్బతిన్నట్లు కనిపిస్తోంది. కుప్పం ఫలితంతో ఇకపై వైసీపీ నేతల మాటల తూటాలు టీడీపీకి కష్టమే కావొచ్చు. ఇప్పటికైనా టీడీపీ అధినేత చంద్రబాబు తన వ్యూహాలకు పదునుపెట్టి.. కేవలం వైసీపీపై మాటల దాడి కాకుండా ప్రజలకు పనికొచ్చే పనులపై పోరాటం చేస్తే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీకి మళ్లీ పూర్వవైభవం వచ్చే అవకాశం ఉంటుంది. ఎంతసేపూ జగన్‌ను తిడుతూ.. తిట్టిస్తూ.. జూమ్ మీటింగులు పెడుతూ.. రాష్ట్రంలో కాకుండా హైదరాబాద్‌లో కూర్చుని రాజకీయ విన్యాసాలు చేస్తే తెలంగాణ తరహాలో ఏపీలోనూ పార్టీ చేయిజారిపోవడం ఖాయంగా కనిపిస్తుందనేది రాజకీయ విశ్లేషకుల వాదన. మొత్తానికి 2019 అసెంబ్లీ ఎన్నికల షాక్ నుంచి తేరుకోని టీడీపీకి.. కుప్పంలో ఓటమి తీరని ఆవేదనగానే పరిగణించాలి.

# పక్కా ప్లానింగ్ తో షా, జగన్



విజయవాడ, నవంబర్ 23, (న్యూస్ పల్స్)భారతీయ జనతా పార్టీ, బీజేపీ, కేంద్రంలో ముచ్చటగా మూడవసారి అధికారంలోకి రావలి.. అయితే, అది మోడీనో అమిత్ షానో అనుకుంటే అయ్యే పని కాదు. అలాగే, ఉత్తరాది రాష్ట్రాలనే నమ్ముకున్నా మరో సారి ఢిల్లీ పీఠం దక్కదు, ఈ నిజం కమల దళం గుర్తించింది. అందుకే, దక్షణాదిపై దృష్టి పెట్టింది. ముఖ్యంగా ఉభయ తెలుగు రాష్ట్రలలో పట్టు సాధించేందుకు నడుబిగించింది. ఇందులో భాగంగా ప్రస్తుతం ఉభయ తెలుగు రాష్ట్రాలలో అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు వైసీపీ, తెరాసకు ప్రత్యాన్మాయంగా ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న టీడీపీ, కాంగ్రెస్ పార్టీలను పక్కకు నెట్టి అ స్థానాన్ని అక్రమించేందుకు అమిత్ షా స్కెచ్ సిద్దం చేశారు. అంతే కాదు, ఏపీలో టీడీపీ, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీలను రాజకీయంగా ఖతం చేసేందుకు అక్కడ, ఇక్కడ అధికారంలో ఉన్న వైసీపీ, తెరాసలతో బీజేపే 'సుపారీ' ఎగ్రిమెంట్ చేసుకుందని సమాచారం. అదలా, ఉంటే ఏపీలో జగన్ రెడ్డి ప్రభుత్వం మూడు రాజధానుల ప్రతిపాదనను వెనక్కి తీసుకోవడం కూడా, బీజేపీ, వైసీపీల మధ్య కుదిరిన ఒప్పందంలో భాగమేనా అన్న అనుమానం కూడా వ్యక్తమవుతోంది. నిజానికి, గత నెల రోజులుగా పెట్రోల్, డీజిల్ ధరల తగ్గిపు మొదలు, ప్రభుత్వ ఉద్యోగుల డీఏ పెంచడం వరకు, చివరకు సాగు చట్టాల రద్దు నిర్ణయం వరకు, కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను గమనిస్తే, కేవలం ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలే కాకుండా, 2024 లోక్ సభ ఎన్నికలకు కూడా సిద్దంవుతోందని అర్థమవుతోందని పరిశీలకులు అంటున్నారు. గతంలో చేసిన తప్పులు దిద్దుకుంటూ ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నాలను కమల దళం మొదలు పెట్టిందని అంటున్నారు. అందుకే, ఉభయ తెలుగు రాష్ట్రాలకు సంబదించి ఎన్నికలకు ముందే ఏపీలో ఒకలా తెలంగాణలో మరోలా సెకండ్ ప్లేస్, ప్రధాన ప్రత్యర్థి రోల్ కోసం బీజేపీ కసరత్తు ప్రారంభించిందని విశ్వసనీయ వర్గాల సమాచారం. కాగా, నవంబర్ మొదటి వారంలో, తిరుపతిలో జరిగిన సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం సందర్భంగా కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా ఎలాంటి దాపరికం లేకుండా ఖుల్లం ఖుల్లా జగన్ రెడ్డి' కి తమ ప్లాన్ వివరించారని, అందుకు మరో మార్గం లేక జగన్ రెడ్డి తలూపారని అంటున్నారు. అమిత్ షా ఈ సందర్భంగా కేంద్రం నుంచి ఇతరత్రా ఏదన్నా సహాయం కావాలంటే, రాష్ట్రంలో రాజకీయంగా తమకు (బీజేపీ) అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవాలని అందులో మొదటిది, మూడు రాజధానులకు మంగళం పాడి ఒకే రాజధానికి ఒప్పు కోవడం అని తేల్చి చెప్పినట్లు సమచారం. అందులో భాగంగానే జగన్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం క్రెడిట్' బీజేపీ ఖాతాలో పడేలా స్కెచ్ సిద్దమైందని అంటున్నారు. నిజానికి, రాజకీయంగా చూస్తే ముందు నుంచి రాజధాని ఉద్యమానికి అన్నివిధ్లా మద్దతు తెలుపుతున్న పార్టీ ఏదైనా ఉందంటే అది టీడీపీ ఒక్కటే. కాబట్టి, పోరాట విజయం క్రెడిట్ కూడా టీడీపీకే దక్కాలి. కనీ ఆ క్రెడిట్ టీడీపీ ఖాతాలో కాకుండా, బీజేపీ ఖాతాలో వేసేందుకు కూడా అమిత్ షా స్కెచ్ సిద్దం చేశారని సమాచాం. అందుకే, రెండు సంవత్సరాలకు పైగా రైతులు ఆందోళన చేస్తున్నా, 23 రోజులుగా మహిళలు మహా పాదయాత్ర చేస్తున్నా ఉలుకు పలుకు లేని, జగన్ ప్రభుత్వం బీజేపీ నాయకులు యాత్రలో పాల్గొనగానే, మూడు రాజధానులను మూట కట్టేసిందని, ఇది బీజేపీ, వైసీపీ జాయింట్ యాక్షన్ కావచ్చని అంటున్నారు. అంతే కాకుండా రానున రోజుల్లో బీజేపీ, వైసీపీ జాయింట్ యాక్షన్'లో బీజేపీ పొలిటికల్ మైలేజిని పెంచే ఒకటి రెండు కీలక నిర్ణయాలు తీస్కోవచ్చని అంటున్నారు. అందులో సవరించిన ప్రత్యేక హోదా, విశాఖ స్టీల్ విక్రయం నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవడం వంటి నిర్ణయాలు ఉన్నా ఆశ్చర్య పోనవసరం లేదని అంటున్నారు. అయితే, బీజేపీ, వైసీపీ జాయింట్ యాక్షన్ ప్లాన్ ఎలా ఉన్నా, రాష్ట్ర ప్రయోజనాల కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం ఎవరు చిత్తశుద్దితో పనిచేస్తున్నారో, ఎవరు రాజకీయ ప్రయోజనాల కోసం, ప్రజలను మోసం చేస్తున్నారో ప్రజలకు తెలుసని, తెలుగు రైతు పోరాట విజయం తెలుగు దేశం పార్టీకే చెందుతుందని, జేఏసీనాయకులు, రైతులు అంటున్నారు.

# అటవీ ప్రాంతంలో గంజాయిపై నిఘా



విశాఖపట్టణం, నవంబర్ 23(న్యూస్ పల్స్)విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతంలో జోరుగు సాగుతున్న గంజాయి తోటల సాగుపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. అధికారులు కళ్లుగప్పి దట్టమైన అటవీ ప్రాంతం మధ్యలో ఎలాంటి అనుమానం రాకుండా వేలాది ఎకరాల్లో సాగుతున్న అక్రమ గంజాయి సాగును కూకటివేళ్లతో సహా పెకలించి వేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. గంజాయి తోటలు ఎక్కడ సాగు చేస్తున్నా వాటిని ఇట్టే పసిగట్టి తొలగించేలా ప్రభుత్వం డ్రోన్ నిఘా కళ్లతో మన్యం అటవీ ప్రాంతాలను జల్లెడ పడుతోంది. రియల్ టైమ్ గవర్నెన్స్ సంస్థ డ్రోన్లను ఉపయోగించి మన్యం ప్రాంతంలో గంజాయి తోటలను గుర్తించే పనుల్లో నిమగ్నమైంది. నాలుగు మండలాల్లోని అటవీ ప్రాంతంలో గంజాయి తోటలను గుర్తించే పనులు చేపట్టారు. అందులో భాగంగా పాడేరు, హుకుంపేట, పెదబయలు, మంచిగిపట్టు మండలాల్లో గంజాయి తోటలు జోరుగా సాగుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఇక్కడ అక్రమార్కులు దట్టమైన అటవీ ప్రాంతాల్లో ఎవరికీ అనుమానం రాకుండా వందలాది ఎకరాల్లో గంజాయి తోటలను సాగు చేస్తున్నట్లు గుర్తించారు. ఎత్తైన కొండ ప్రాంతాల్లో ఎవరూ రావడానికి వీలు లేనటువంటి ప్రాంతాలను ఎంచుకుని వీరు ఈ తోటలను సాగు చేస్తున్నారు. ఇలాంటి తోటలను కూడా డ్రోన్ల సాయంతో గుర్తించి వాటిని ధ్వంసం చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. కొన్ని మారుమూల ప్రాంతాల్లో సాగు చేస్తున్న గంజాయితోటల వద్దకు ఇతరులు ప్రవేశించగానికి కూడా వీలు లేనంతగా స్మగ్లర్లు గంజాయిను సాగు చేస్తున్నారు. ఇలాంటి తోటలను కూడా ఆర్టీజీఎస్ డ్రోన్ల సాయంతో గుర్తించి అక్కడికి వెళ్లి ఆ తోటలను ధ్వంసం చేయడానికి మార్గాలు కల్పిస్తోంది. ఇకపై నిరంతర నిఘా? ఏజెన్సీ ప్రాంతంలో గంజాయి సాగుపై ఇక మీదట డ్రోన్లతో నిరంత నిఘా కొనసాగించనున్నారు. ఇందుకోసం ఆర్టీజీఎస్ సంస్థ ఎక్సైజు, పోలీసులకు పూర్తి సహకారం అందిస్తోంది. అనుమానిత ప్రాంతాలు, మండలాల్లో డ్రోన్లను నిరంతరంగా ఉపయోగించి గంజాయి సాగును ఉక్కుపాదంతో అణచివేస్తున్నారు. ఇప్పటికే గంజాయి తోటల ధ్వంసం పనులు ఏజెన్సీ ప్రాంతంలో చేపట్టారు. స్థానికుల సహకారం తీసుకోవడంతో పాటు, నిఘా వ్యవస్థను మరింత పటిష్టపరచి, డ్రోన్ల సర్వేతో గంజాయి తోటల సాగును గుర్తించి వాటిని పూర్తిగా నిర్మూలించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు

## మళ్లీ తేనెతుట్టును కదిల్చిన జగన్

విజయవాడ, నవంబర్ 23, (న్యూస్ పల్స్)ఉద్దేశం ఏదైనా, ఎందుకోసం అయినా, ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర రాజదాని తేనే తుట్టెను మరో సారి కదిల్చారు. మూడు రాజధానులపై వెనకడుగు వేస్తున్న సంకేతాలిచ్చి... చివరకు ఎటూ తేల్చకుండా, ఏపీ రాజధాని ఏదీ అంటే దిక్కులు చూసే సందిగ్ధ పరిస్థితి సృష్టించారు. వికేంద్రీకరణ తప్పదని, అదొక్కటే రాష్ట్ర అభివృద్ధికి తారక మంత్రం అని చెప్పు కొచ్చారు. అయితే, జగన్ రెడ్డి అనే కాదు, రాజకీయ నాయకులు ఎవరైనా,రాజకీయ ప్రయోజనాలు లేకుండా, ఆశించకుండా ఏ నిర్ణయం తీసుకోరు. జగన్ రెడ్డి వంటి రాజకీయ వ్యాపారులు,లేదా వ్యాపార రాజకీయ వేత్తలు, వ్యాపార ప్రయోజనాలు కూడా చూసుకుంటారు. ఈ నేపధ్యంలో మూడు రాజధానుల బిల్లును ఏ రాజకీయ, వ్యాపార ప్రయోజనాలను ఆశించిన జగన్ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. ఏ ప్రయోజనం ఆశించి ముఖ్యమంత్రి మళ్ళీ అదే వికీద్రీకరణ మంత్రం జపిస్తున్నారు. ఎందు కోసం వెనకడుగు తీసి ముందడుగు వేశారు ఇలా చాలా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అదల ఉంటే రాష్ట్ర అసెంబ్లీలో మూడు రాజధానుల ఉపసంహరణ బిల్లును దానితో పాటుగా సీఆర్డీఏ రద్దు ఉపసంహరణ బిల్లును ప్రవేశ పెట్టినన శాసన సభా వ్యవాహాల శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, పదే పదే శ్రీ కృష్ణ కమిటి నివేదికను ప్రస్తావించారు. అమరావతి కంటే ప్రకాశం జిల్లా దొనకొండకు కమిషన్ ప్రాధాన్యత ఇచ్చిందనే విషయాన్ని పదేపదే ప్రస్తావించారు. అలాగే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా, శ్రీకృష్ణ కమిటీ నివేదికను ప్రస్తావించడమే కాకుండా, 'శ్రీకృష్ణ కమిటీ నివేదికను ఉల్లంఘించి నాటి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. అంతేకాదు,, అమరావతి ప్రాంతంలో కనీస వసతుల కల్పనకే లక్ష కోట్లు అవుతుంది. ఈ రోజు లక్ష కోట్లు పదేళ్లకు 6 లక్షల కోట్లు అవుతుంది. గత ప్రభుత్వ లెక్కల ప్రకారమే లక్షల కోట్లు కనీస వసతులకు వెచ్చించాల్సి ఉందని అన్నారు. అటు బుగ్గన ఇటు సీఎం మళ్ళీ మూలాలలోకి వెళ్ళడంతో, అసలు ప్రభుత్వం ఆలోచన ఏమిటి? రాజధాని ఇష్యూ ని మళ్ళీ హరికథ కాలక్షేపంలో 'రెడ్డొచ్చె మొదలెట్టు' అన్నట్లు, అమరావతి కథ మళ్ళీ మొదటికి వస్తుందా? అమరావతికి మొత్తానికే ఎసరు పెడుతున్నారా? అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. కాగా 2014కు ముందు వైసీపీ అధికారంలోకి వస్తే, దొనకొండ రాజదాని అవుతుందని ప్రచారం జరిగింది. అలాగే, జగన్ రెడ్డి సహా ఆయన కుటుంబ సభ్యులు, పార్టీ పెద్దలు అక్కడ ముందుగానే భూముల పై ఇన్వెస్ట్ చేశారనే వార్తలు కూడా వచ్చాయి.. అలాంటిదూ..రాలోచన ఏదైనా చేస్తున్నారా ? అనే అనుమానలు వినవస్తున్నాయి

## ప్రాంతీయ విబేధాలు రెచ్చగొడుతున్నారే

నెల్లూరు, నవంబర్ 23, (న్యూస్ పల్స్) ఇక్కడే ఇల్లు కట్టుకున్నా. ఇక్కడే ఉంటున్నా. ఇక్కడి వారంటే ఇష్టం. ఈ ప్రాంతం అంటే ప్రేమ. అయినా, వికేంద్రీకరణే మా లక్ష్యం. మూడు రాజధానులకే కట్టుబడి ఉన్నాం. మూడు రాజధానుల నినాదంతో 2019లో ఎన్నికలకు వెళితే ప్రజలు మమ్మల్ని గెలిపించారు. విజయం కట్టబెట్టారు. మూడు రాజధానులకు ఆమోద ముద్ర వేశారంటూ.. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా ప్రకటించడం హాస్యాస్పదం అంటున్నారు అంతా. జగన్‌రెడ్డి వ్యాఖ్యలపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏంటి.. మూడు రాజధానుల నినాదంతో జగన్‌రెడ్డి ఎన్నికలకు వెళ్లారా? అది కూడా 2019లోనా? ఏం చెప్పారు.. ఏం చెప్పారు.. అప్పుడు అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా అమరావతికి మీరు మద్దతిచ్చిన విషయం మీరు మరిచారో ఏమో కానీ.. జనం మదిలో ఆ మాటలు ఇంకా మారుమోగుతూనే ఉన్నాయి. ఆనాడు మీరు చేసిన వ్యాఖ్యలు ఇంకా వీడియోల రూపంలో వైరల్ అవుతూనే ఉన్నాయి. ప్రాంతీయ విభేదాలు తీసుకురావడం ఇష్టం లేకే అమరావతికి మద్దతిస్తున్నామని.. 33వేల ఎకరాలు చాలవని.. ఇంకా భూసేకరణ చేయాలంటూ.. ప్రతిపక్ష నేతగా ఆనాడు అసెంబ్లీలో మీరు మాట్లాడిన చిలక పలుకులు అప్పుడే మరిచిపోయారా? అంటూ పార్టీలు, ప్రజలు మండిపడుతున్నారు. అమరావతికి మద్దతిచ్చారు కాబట్టే.. 2019లో జగన్‌కు అంత మెజార్టీ వచ్చింది. అదే, మీ దురుద్దేశ్యాన్ని అప్పుడే బయటపెట్టి ఉంటే.. ఆనాడే తాము అధికారంలోకి వస్తే రాజధానిని మూడు ముక్కలు చేస్తామని చెప్పుంటే.. ప్రజలు మీకు ఎలా బుద్ధి చెప్పేవారో తెలిసుండేది. ఓటుతో బండకేసి కొట్టేవారు. వైసీపీని బొంద పెట్టేవారు. 153 కాదు కదా.. 1..5...3...లో ఏదో ఒక నెంబర్‌కే పరిమితం చేసేవారు. అమరావతి రీజియన్‌లోనూ వైసీపీ ఎమ్మెల్యేలను గెలిపించారంటే.. జగన్ సీఎం అయినా అమరావతి అలానే వెలుగొందుతుందనే నమ్మకంతోనే. లేదంటే.. ఓటర్ల తీర్పు మరోలా ఉండేది. ఆ ప్రజాగ్నిలో వైసీపీ దహించుకుపోయుండేది. ఆంధ్రప్రదేశ్‌కు ఇంతటి దౌర్భాగ్యం తప్పుండేది.. అంటూ జగన్‌రెడ్డి తాజా వ్యాఖ్యలపై అంతా విరుచుకుపడుతున్నారు. అంత నిస్సిగ్గుగా.. తాము 2019లో మూడు రాజధానుల నినాదంతో ఎన్నికలకు వెళితే ప్రజలు గెలిపించారని జగన్‌రెడ్డి సభలో చేసిన కామెంట్లపై ప్రజలతో పాటు ప్రతిపక్షం ఫైర్ అవుతోంది. లోకేశ్ జగన్‌ను తుగ్లక్ 3.0 తో పోల్చారు. మూర్ఖుడు మారాలని కోరుకోవడం అత్యాశే అన్నారు. అసెంబ్లీని అసత్య వేదికగా మార్చేశారు.. ఇళ్లు ఇక్కడే కట్టా, అమరావతే రాజధాని అంటూ ఎన్నికలకు వెళ్లిన వ్యక్తి మూడు రాజధానులు చెయ్యమని ప్రజలు తీర్పు ఇచ్చారనడం హైలైట్.. అంటూ నారా లోకేశ్ జగన్‌ను ట్విట్టర్‌లో ఆటాడుకున్నారు. జగన్ వ్యాఖ్యలు సిగ్గుచేటు అంటూ కాంగ్రెస్ నేత తులసీరెడ్డి మండిపడ్డారు

## అంగన్ వాడీల్లో కోడి గ్రుడ్డు పంపిణీలో చేతి వాటం

విజయనగరం, నవంబర్ 22, (న్యూస్ పల్స్)పౌష్టికాహారంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసే గుడ్లును కేంద్రం వద్ద అట్టలతో కలిపి తూకాలు వేసి కార్యకర్తలకు అప్పగించాల్సి ఉంది. కానీ గుడ్లు వ్యానుతో తెచ్చేవారు అట్టలను కార్యకర్తల చేతికి అందించి వెళ్లిపోవడమే తప్ప వాటిని తూచి ఇచ్చిన దాఖలాలు లేవు. తూకం వేసి ఇమ్మని కేంద్రం నిర్వాహకులు అడిగినా పట్టించుకునే పరిస్థితి లేదు. ఈ క్రమంలో ఇచ్చే గుడ్లులో చాలా వరకు పాడైనవి వస్తున్నాయి. అట్టలతో దొంతులుగా ఇచ్చేసి ఆదరాబాదరాగా వ్యాన్‌తో వెళ్లిపోవడమే తప్ప వాటి నాణ్యతను పరిశీలించే పరిస్థితులు ఎక్కడా కానరావడం లేదు. దీంతో కార్యకర్తలు స్థానికులకు సమాధానం చెప్పలేక అవస్థలు పడుతున్నారు. గుడ్లు చిన్న, పెద్ద ఉండడంతో పాటు ఒకే బరువుతో ఉండనందున తూకం వేసి కేంద్రాలకు అప్పగించాల్సి ఉంది. ఒక అట్టలో 30 గుడ్లు ఉంటాయి. దీని బరువు కేజిన్నర నుంచి 1600 గ్రాములు ఉండాలి. ఈ ప్రాప్తికి తూనిక వేసి కేంద్రాలకు అప్పగించాల్సి ఉంది. కాంట్రాక్టు ప్రకారం గుడ్లు తెచ్చే వ్యాన్‌లో కాటాను తీసుకువచ్చి కేంద్రాలకు అప్పగించేటప్పుడు తూకం వేసి అందించాల్సి ఉంది. కాంట్రాక్టర్ ఈ నిబంధనను పాటించకున్నా అధికారులు పట్టించుకునే దాఖలాల్లేవు. మెనూ ప్రకారం గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పంపిణీ చేసే గుడ్లు ఎక్కువగా ఉంటాయి.గర్భిణులు, బాలింతలు, ప్రీస్కూలు పిల్లలకు : సోమ, గురువారాల్లో సాంబారు, అన్నం, మంగళ, శుక్రవారాల్లో పప్పు, ఆకుకూర, అన్నం, బుధ, శనివారాల్లో కాయగూర దీనికి బదులు ఆకుకూరతో పప్పున్నం.

# ఆల్ టైం హై లో టమోత



తిరుపతి, నవంబర్ 23(న్యూస్ పల్స్)వచ్చాయి. వర్షాలు, వరదలతో పంటలు నీట మునగడంతో పాటు.. దిగుబడి గణనీయంగా పడిపోవడంతో మార్కెట్ లో కూరగాయల ధరలు చుక్కలను తాకుతున్నాయి. ముఖ్యంగా టమాటాకు భారీ డిమాండ్ ఏర్పడింది. హోల్ సేల్ గానే టమాటా ధర భారీగా పలుకుతోంది. ఎన్నడూ లేనివిధంగా ఎపిఎంసి మార్కెట్‌లో టమాటా ధర రికార్డ్ స్థాయిలో పలికింది. 15 కేజీల టమోటా బాక్సు వెయ్యి రూపాయలుగా ఉంది. దీంతో టమాటా పండించిన రైతుల్లో హర్షం వ్యక్తమవుతుంటే.. సామాన్యుల కళ్ళల్లో కన్నీరు వస్తుంది.ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం కురుస్తున్న విపరీతమైన వర్షాలు, వరదలు కూడా టమాట ధరల పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. అంతేకాదు ఆదివారం టమాటా ధర ఆల్ టైం కు చేరుకుంది. ఆదివారం నందికొట్కూరు మార్కెట్‌లో కిలో టమాట రూ.120కి విక్రయించారు. దీనికి కారణం గత కొన్ని రోజుల క్రితం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, వరదల ప్రభావం టమాటా సాగుపై పడింది. ముఖ్యంగా చిత్తూరు జిల్లాలోని మదనపల్లి, అనంతపురం జిల్లాల్లో టమోటా పంట పూర్తిగా దెబ్బతింది. అయితే కర్నూలు జిలాల్లో వర్ష ప్రభావం తక్కువగాఉంది. దీంతో ఇక్కడ సాగు చేసిన టమాటా మార్కెట్ కు చేరుకుంటుంది. గిరాకీ పెరిగింది.ఆంధ్రప్రదేశ్‌లో వరదల ప్రభావం తెలంగాణలోని కరీంనగర్ జిల్లాలో టమోటా ధరపైకూడా పడింది. మదనపల్లి నుండి కరీంనగర్ కు కూరగాయల సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దీంతో అకస్మాత్తుగా టమాటా ధర పెరిగింది. ప్రస్తుతం కరీంనగర్ సహా తెలంగాణలోని పలు జిల్లాలో కిలో టమాటా ధర రూ. 100 లకంటే ఎక్కువగా ఉంది.దీంతో గత కొన్ని రోజుల క్రితం వరకూ కిలో టమాటా ధర రూ. 80 ఉండగా .. ఆదివారం మాత్రం రూ. 120 కి చేరుకుంది. కర్నూలు జిల్లాలో టమాటా సాగు చేసిన రైతుల సంతోష పడుతున్నారు. సామాన్యులకు ఏమి కొనాలి ఏమి తినాలి అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ లో ఒక్క టమాటా ధర మాత్రమే కాదు..చికెన్ తో పోటీపడుతూ ఉల్లిపాయ, సొరకాయ, బెండకాయ అన్ని కూరగాయలు మునిపటి కంటే రెట్టింపుకు చేరుకున్నాయి. దీంతో ఏం కొనేటట్టు లేదు ఏం తినేటట్టు లేదు అంటూ వ్యాఖ్యానిస్తున్నారు.

# 3౨ ఏళ్ల తర్వాత పునరావృతం.

కర్నూలు, నవంబర్ 23 (న్యూస్ పల్స్)బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో కర్ణాటకలోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురిసిన కుంభవృష్టి, వరద నీటితో నదులు పోటెత్తగా.. చెరువులు కట్టలు తెగి ముంచెత్తుతున్నాయి. అకాల వర్షాల కారణంగా చేతికొచ్చిన పంట గంగపాలు కావడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. మొత్తం ఐదు జిల్లాల్లో వరుణుడు ప్రతాపం చూపాడు. తుమకూరు, రామనగర, కోలారు, చిక్కబళ్లాపుర, బెంగళూరు గ్రామీణ జిల్లాలు భారీ వర్షాలకు తీవ్రంగా దెబ్బతిన్నాయి.వర్షాలతో తుంగభద్ర రిజర్వాయర్‌కు నవంబరులో వరద పోటెత్తి.. నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దాదాపు నాలుగు దశాబ్దాల అనంతరం నవంబరులో తుంగభద్ర గేట్లు ఎత్తడం ఇదే తొలిసారి. 1982-83 నవంబరులో ఇంత పెద్దఎత్తున వరద చేరింది. నాటి వరద 39 ఏళ్ల తర్వాత పునరావృతమయ్యింది. సాధారణంగా తుంగభద్ర జలాశయానికి జులై నుంచి సెప్టెంబర్ వరకు ప్రవాహ ఉద్ధృతి ఉంటుంది. కానీ, ప్రస్తుతం రెండో పంట సమయంలోనూ రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటిమట్టం 100.316 టీఎంసీలకు చేరింది.ఎగువన శివమొగ్గ, ఆగుంబె, తీర్థహళ్లి, సాగర, హ్పసనగర, కడూరులో కురుస్తున్న భారీ వర్షాలకు శనివారం రాత్రి 1.10 లక్షల క్యూసెక్కుల వరద చేరింది.ఆదివారం సాయంత్రానికి ప్రవాహం 83,664 క్యూసెక్కులకు తగ్గడంతో 28 గేట్లను అడుగు మేర ఎత్తి.. 76,688 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. తుంగభద్రకు వరద పోటెత్తడంతో యునెస్కో గుర్తింపు పొందిన హింపీలో పలు చారిత్రక కట్టాలు మునిగిపోయాయి. పురందర మండపం, విజయనగర కాలం నాటి వంతెన, చక్రతీర్థ, రామలక్ష్మణ ఆలయాలను వరద నీరు చుట్టుముట్టింది.కర్ణాటక నుంచి దిగువకు నీరు వదలడంతో ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలుజిల్లాలో తుంగభద్ర నదికి ఆదివారం వరద పోటెత్తింది. కౌతాళం మండలం మేళిగనూరు వద్ద సుమారు 1.80 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. లక్ష క్యూసెక్కులకుపైగా వరద నీరు సుంకేసుల జలాశయానికి వస్తోంది. ఈ నేపథ్యంలో 19 గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. తుంగభద్ర నది ఉద్ధృతంగా ప్రవహిస్తుండటంతో కోసిగి, కౌతాళం, మంత్రాలయం మండలాల్లోని నదీతీర గ్రామాల్లో పంట పొలాలు నీట మునిగాయి

# నా భార్యను, కోడలును బూతులు తిట్టారు

## చంద్రబాబుకు లేఖ రాసిన ముద్రగడ

విజయవాడ నవంబర్ 23 (న్యూస్ పల్స్)టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడికి మాజీ మంత్రి కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం లేఖ రాసారు. ఈ మధ్య మీ శ్రీమతి గారికి జరిగిన అవమానం గురించి మీరు వెక్కి వెక్కి ఏడవడం టివిలో చూసి ఆశ్చర్యపోయాను. మా జాతికి ఇచ్చిన హామిని అమలు చేయమని ఉద్యమం చేస్తే...నన్ను నా కుటుంబాన్ని మీరు చాల అవమాన పరిచారు. మీ కుమారుడు లోకేష్ ఆదేశాలతో పోలీసులు నన్ను బూటు కాలితో తన్నారు. నా భార్య, కుమారుడు, కోడల్ని బూతులు తిడుతూ లాఠీలతో కొట్టారు. 14 రోజుల పాటు గా హస్పటల్ గదిలో నన్ను, నా భార్యను ఏకారణంతో బంధించారు. మీ రాక్షస ఆనందం కోసం హస్పటల్ లో మా దంపతులను ఫోటోలు తీయించి చూసేవారు. మీరు చేసిన హింస తాలుకు అవమానాన్ని తట్టుకోలేక ఎన్నో నిద్దుర లేని రాత్రులు గడిపాం. అణిచివేత తో మా కుటుంబం ఆత్మహత్యకు పూనుకోవాలన్నది మీ ప్రయత్నం కాదా? కుటుంబాన్ని అవమాన పరచిన మీ పతనం నా కళ్ళతో చూడాలనే ఉద్దేశంతోనే ఆనాడు ఆత్మహత్య ప్రయత్నాన్ని విరమించుకున్నానని అయన లేఖలోపేర్కొన్నారు. నా కుటుంబాన్ని ఎంతగానో అవమానించిన మీ నోటి వెంట ఇప్పుడు ముత్యాల్లాంటి వేదాలు వస్తున్నాయి. మీ బంధువులు, మీ మీడియా ద్వారా సానుభూతి పొందే అవకాశం మీకే వచ్చింది.

# ల్యాప్ టాప్ ల కొనుగోళ్లమాల్...

విజయవాడ, నవంబర్ 22, (న్యూస్ పల్స్)ఆర్జీయూ కేటీ పరిధిలోని ట్రిపుల్ ఐటీలలో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరుగుతున్న నేపథ్యంలో అవినీతి బాగోతాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. ఇప్పటికే కాంట్రాక్ట్ అధ్యాపకుల నియామకాల్లో అవకతవకలు జరిగినట్లు వార్తలు రాగా.. ఇప్పుడు శ్రీకాకుళం, ఒంగోలు, ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీలకు సంబంధించిన ల్యాప్‌టాప్ కొనుగోళ్లలో కోట్ల రూపాయలు గోల్‌మాల్ జరిగినట్లు విజిలెన్స్ గుర్తించింది. టీడీపీ ప్రభుత్వ హయాంలో పనిచేసిన వైస్ చాన్స్‌లర్, వీసీ కార్యాలయంలో పనిచేసిన కొంతమంది కాంట్రాక్టు అధికారులు, అప్పటి ఆయా ట్రిపుల్‌ఐటీల డైరెక్టర్లు, ల్యాప్‌టాప్‌ల కొనుగోలు నిమిత్తం నియమించిన కమిటీ సభ్యులు ఈ తతంగంలో ప్రధాన పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. నిబంధనలన్నింటినీ తుంగలో తొక్కి ఒక కంపెనీకి అనుకూలంగా టెండర్ చేసి ఈ దోపిడీకి పాల్పడినట్లు సమాచారం. శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్‌ఐటీలకు ఒక్కొక్కటికీ 3,500, ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీకి 4వేలు.. మొత్తం 11,000 ఏఎండీ ప్రాసెసర్‌లు కల్గిన ల్యాప్‌టాప్‌లను కొనుగోలు చేశారు. వీటి ధర ఆన్‌లైన్‌లో రూ.20వేలు ఉండగా, ఆర్జీయూకేటీ అధికారులు మాత్రం రూ.28,500లకు కొన్నారు. సింగిల్ టెండర్ రాగా దానినే ఆమోదించారు. ఇంత ధర పెట్టి కొనుగోలు చేసినా.. ల్యాప్‌టాప్‌లు చాలా నాసిరకంగా ఉన్నాయని, ఏఎండీ ప్రాసెసర్ కావడంతో ఏమాత్రం పనిచేయడం లేదని విద్యార్థులు, ఫ్యాకల్టీ పేర్కొనడం గమనార్హం. నూతన ల్యాప్‌టాప్‌ల కంటే 2011, 2012 సంవత్సరాలలో కొనుగోలు చేసిన ల్యాప్‌టాప్‌లే బాగా పనిచేస్తున్నాయని విద్యార్థులు పేర్కొంటున్నారు. శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్‌ఐటీలకు ల్యాప్‌టాప్‌ల కొనుగోలుకు టెండర్లు పిలిచి 7వేల ల్యాప్‌టాప్‌లను కొనుగోలు చేయగా, ఆ తర్వాత ఒంగోలు ట్రిపుల్‌ఐటీకి మాత్రం 4వేల ల్యాప్‌టాప్‌లను రిపీట్ ఆర్డర్‌పై కొనుగోలు చేయడం గమనార్హం. అప్పట్లో నూజివీడుకు కూడా రిపీట్ ఆర్డర్‌తో కొనుగోలు చేయాలని అప్పటి వైస్‌చాన్స్‌లర్ డైరెక్టర్‌పై తీవ్ర ఒత్తిడి చేసినప్పటికీ అందుకు ఒప్పుకోలేదు. తాను చెప్పిన మాట వినలేదనే ఆ తర్వాత నూజివీడు డైరెక్టర్‌కు రెండోసారి రెన్యువల్ చేయకుండా పంపించేశారు. దీనిపై అధికారులు ఆరా తీసినట్లు సమాచారం. దీనికి ముందు 2017లో ల్యాప్‌టాప్ టెండర్‌ను పిలువగా, ఒక కంపెనీ న్యూజనరేషన్ ప్రాసెసర్‌తో 6 ఏళ్ల గ్యారెంటీతో బై బ్యాక్ పద్ధతిలో రూ.30,400ల ధరకు కోట్ చేయడం జరిగింది. అంతే కాకుండా వీటిని మార్చేటప్పుడు రూ.5,200లతో తానే కొనుగోలు చేస్తానని కూడా ఆ కంపెనీ పేర్కొంది. దీనికి సంబంధించిన టెండర్ కూడా ఫైనలైజ్ అయిన తర్వాత అప్పటి వీసీ ఈ టెండర్‌ను రద్దు చేసి మరలా టెండర్ పిలిచారు.దీనిపైనా అధికారులు దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఏ కంపెనీకి చెందినవైనా తప్పనిసరిగా వాటి పనితీరును పరిశీలించేందుకు బెంచ్‌మార్కు టెస్ట్‌లు నిర్వహించాల్సి ఉంటుంది. 11వేల ల్యాప్‌టాప్‌లు కొనుగోలు చేసేముందు ఇక్కడ ఎలాంటి బెంచ్‌మార్కు టెస్ట్‌లు జరపకుండా నాసిరకం ల్యాప్‌టాప్‌లను కొనుగోలు చేసి విద్యార్థులకు అంటగట్టేశారు. అయితే విజిలెన్స్ విచారణ కొనసాగుతుండటంతో మరిన్ని విషయాలు బహిర్గతమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ఆ సీనియర్ల ఫ్యూచర్ ప్రశ్నార్థకమే

విజయవాడ, నవంబర్ 23, (న్యూస్ పల్స్)రాష్ట్రంలో రాజకీయ టపాసులుగా పేరున్న అనేక మంది నాయకులు మూలనబడ్డారు. మారుతున్న కాలానికి అనుగుణంగా తమను తాము మార్చుకోలేని కొందరు.. వయో వృద్ధులు కావడంతో మరికొందరు.. తాము సంపాయించుకున్న ఇమేజ్‌కు భిన్నమైన రాజకీయాలు చేయలేక మరికొందరు .. ఇలా అనేక కారణాలతో చాలా మంది నాయకులు ఇప్పుడు గడప కూడా దాటటం లేదు. ఒకప్పుడు రాజకీయంగా ఓ వెలుగు వెలిగిన నాయకులు.. తమ మాటతో నియోజకవర్గాలను, పార్టీలను కూడా గడగడలాడించిన నేతలు.. ప్రజల మదిలో గూడుకట్టుకున్న మంచి నాయకులుగా పేరు తెచ్చుకున్న నేతలు కూడా ఇప్పుడు మూలనపడ్డ మతాబుల మాదిరిగా తయారయ్యారు. వీరి వారసులు కూడా అదే పరిస్థితి ఎదుర్కొనడం? కొందరికి వారసులే లేకపోవడం ఈ రాజకీయ టపాసుల పొలిటికల్ ఫ్యూచర్‌ను ప్రశ్నార్థకం చేసింది. ఈ జాబితాలో కొందరి గురించి చర్చించుకుందాం.సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ నుంచి మూడున్నర దశాబ్దాల పాటు రాజకీయాల్లో చక్రం తిప్పిన ఆయన కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా ఎదిగారు. కేంద్ర మంత్రిగా కూడా పనిచేసిన కావూరి కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి లోక్‌సభకు ఎంపికయ్యారు. రాష్ట్ర విభజనతో బీజేపీలో చేరినా.. తర్వాత కనుమరుగైపోయారు. బ్యాంకులు, రుణాల ఎగవేతలో ఆయన వివాదానికి గురయ్యారు. ఆయనకు వారసులు లేకపోవడంతో ఆయన రాజకీయానికి దాదాపు తెరపడినట్టే.ఒకప్పుడు గుంటూరు జిల్లా రాజకీయాలంటే.. రాయపాటి .. అనే పేరుంది. కానీ ఇప్పుడు ఎక్కడా కనిపించడం లేదు. ఆయన ఊసు కూడా వినిపించడం లేదు. రాష్ట్ర విభజనతో కాంగ్రెస్ నుంచి టీడీపీలోకి వచ్చిన ఆయన.. గత ఏడాది ఎన్నికల్లో యువ నాయకుడు లావుపై ఓటమి పాలయ్యారు. రాయపాటి వారసుడు రంగారావు టీడీపీలో క్రియాశీలకంగా ఉన్నా ఆయన కోరుకున్న స్థాయికి ఇంకా వెళ్లలేదు.ల్లూరుకు చెందిన మేకపాటి.. ఎంపీగా కాంగ్రెస్‌లోను, తర్వాత వైసీపీలోనూ గుర్తింపు పొందారు. హుందా రాజకీయాలకు ఈయన పెట్టింది పేరు. తన కుమారుడు, సోదరుడు కూడా రాజకీయాల్లో గుర్తింపు సాధించడం వెనుక మేకపాటి ముందంజలో ఉన్నారు. అయితే.. అనారోగ్యం కారణంగా రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ఇక, రాజకీయంగా ఆయన శకం ముగిసినా.. కుమారుడు గౌతం రెడ్డి బాగానే దూసుకుపోతుండడం రికార్డుప్రత్యేక రాయలసీమ ఉద్యమంతో తెరమీదకి వచ్చిన బైరెడ్డి కర్నూలులో ప్రత్యేక పార్టీ కూడా పెట్టుకున్నారు. అయితే, విఫలమైన నాయకుడిగా ఆయన మిగిలిపోయారు. తన కుమార్తెను వారసురాలిగా ప్రకటించినా..పుంజుకోలేని పరిస్థితి. ఇప్పుడు వీరి పరిస్థితి అగమ్య గోచరంగా ఉంది.కర్నూలుకు జిల్లాలో కొన్ని దశాబ్దాలు పాటు చక్రంతిప్పిన కోట్ల విజయభాస్కరరెడ్డి వారసుడిగా రంగంలోకి దిగిన ఈయన కాంగ్రెస్‌లో మంచి పేరుసంపాయించుకున్నారు. రాష్ట్ర విభజనను తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ క్రమంలోనే టీడీపీలోకి వచ్చినా గత ఎన్నికల్లో కోట్ల ఎంపీగాను, భార్య సుజాతమ్మ ఎమ్మెల్యేగా ఓడిపోయారు. ఇప్పుడు సత్తా చాటలేక గడపకే పరిమితమయ్యారు. ఏదైనా సంచలనం జరిగి కోట్ల వారసుడు రాజకీయాల్లోకి వస్తే మినహా కోట్ల ఫ్యామిలీ దాదాపు రాజకీయ సన్యాసం తీసుకున్నట్టే.అనంతలో తనకు తిరుగులేని రాజకీయాలు చేసిన 40 ఇయర్స్ ఇండస్ట్రీ.. నేటి తరం రాజకీయాలతో కుస్తీ పట్టలేక పోతున్నారు. కుమారుడుని రంగంలోకి దింపినా.. గత ఎన్నికల్లో ఓటమి.. అననుకూల ప్రభుత్వంతో ఎదురీత వంటివి వీరి రాజకీయాలకు ప్రతిబంధకంగా మారాయి. వచ్చే ఎన్నికలపై సవాలక్ష ఆశలు ఉన్నా.. ఫలితం ఎలా ఉంటుందోనన్నది ప్రశ్నార్థకమే.గ్రెస్‌లో ఉండగా ఓ వెలుగు వెలిగిన నాయకురాలు.. ఎస్సీ సామాజిక వర్గంలో కేంద్ర మంత్రి పదవి పొందిన ఏపీకి చెందిన మహిళల్లో తొలి నాయకురాలు కూడా ఈమె. అయితే.. గత ఎన్నికల్లో టీడీపీలోకి చేరడం.. తిరుపతి నుంచి ఓటమి పాలవడం.. ప్రజాదరణను చూరగొనలేకపోవడం మైనస్‌లుగా మారి.. భవిష్యత్తుపై బెంగపెట్టుకున్నారు. ఇప్పుడున్న పరిస్థితిలో పుంజుకోవడం కష్టమేనన్నది పరిశీలకుల మాట.

# అన్నదాతలకు రాష్ట్ర ప్రభుత్వం ఆపన్న హస్తం..

## రైతులకు బాసటగా ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి

## వరదల వల్ల దెబ్బతిన్న పాత కడప, వాటర్ గండి ప్రాంతాలలోని వరి పొలాలను పరిశీలించిన ఉపముఖ్యమంత్రి

కడప, నవంబర్ 23: గత కొన్ని రోజులుగా జిల్లాలో కురిసిన వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం బాసటగా నిలుస్తుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి వర్యులు ఎస్.బి.అంజాద్ బాషా అన్నదాతలకు భరోసా నిచ్చారు.మంగళవారం .. జవాద్ తుఫాను కారణంగా భారీ వర్షాల వలన దెబ్బతిన్న కడప రూరల్ మండలం లోని పెన్నానది పరివాహక ప్రాంతం పాత కడప - వాటర్ గండి లలో నీట మునిగిన పంటలను , తడిసిన ధాన్యాన్ని , కడప నగర ప్రజలకు త్రాగునీరు సరఫరా చేసే గండి వాటర్ వర్క్స్ లో పాడు అయిన మోటర్ లను నగర మేయర్ కె.సురేష్ బాబుతో కలసి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపముఖ్య మంత్రి అంజాద్ బాషా మాట్లాడుతూ...రాష్ట్రవ్యాప్తంగా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలతో రాయలసీమ లోని చిత్తూరు, కడప, నెల్లూరు, అనంతపురం జిల్లాలలో విపరీతమైన వర్షాలు కురియడం వల్ల వరదలు వచ్చాయన్నారు. కడప నగరంలో బుగ్గ వంకకు ఎన్నడూ లేని విధంగా వరద నీరు వచ్చి చేరిందన్నారు. ప్రభుత్వం ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవడం వల్ల ఎలాంటి పెనుఉత్పాతం జరగలేదన్నారు.ఇందుకు కృషిచేసిన కలెక్టర్ విజయరామరాజు నేతృత్వంలోని జిల్లా యంత్రాగాన్ని అబినందిస్తున్నానని తెలిపారు. వరదల్లో సర్వం కోల్పోయిన ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యం, 1 కేజీ కందిపప్పు, 1 కేజీ ఎర్రగడ్డలు, 1 కేజీ ఉర్లగడ్డలు, ఒక లీటర్ పామాయిల్ ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. భారీ వర్షాలతో జిల్లాలోని గండి, మైలవరం, పాపాగ్ని,కుందు నదులలోకి దాదాపు గా 3 లక్ష ల క్యూసెక్కుల నీరు వచ్చి చేరడంతో నది పరి వాహక ప్రాంతాలైన పాత కడప, వాటర్ గండి ప్రాంతాలలోని 2 వేల ఎకరాలు సాగు లో ఉన్న వరి పంట దెబ్బతిందన్నారు. ఇలాంటి విపత్కర సమయంలో రైతులు మనో ధైర్యం కోల్పోవద్దని, ముఖ్యమంత్రి అండగా ఉన్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపారు. వరదల వల్ల నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అన్నీ విధాలుగా ఆదుకుంటుందన్నారు. అలాగే దాదాపుగా 1500 ఎకరాల్లో చేతికొచ్చిన పంట వరద నీటిలో మునిగడం వల్ల దెబ్బతిందన్నారు. అయితే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా రాష్ట్ర ప్రభుత్వమే తడిసిన పంటను మంచి గిట్టు బాటు ధరకు కల్పించి కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.జిల్లాలోని వరద వల్ల నష్టపోయిన రైతుల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విదంగా కృషి చేస్తానని తెలిపారు. నగర మేయర్ సురేష్ బాబు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా వైయస్ఆర్ జిల్లాలో జవాద్ తుఫాన్ వల్ల కురుస్తున్న వర్షాలతో ప్రభావిత ప్రాంతాలు జలమయం అయ్యాయని తెలిపారు. అలాగే కడప నగర పరిధిలోని బుగ్గవంకకు ముందస్తు భద్రాతా చర్యలు చేపట్టడం వల్ల ఎలాంటి ప్రమాదం జరగలేదన్నారు. అలాగే కడప నగర శివార్లలోని పాత కడప, వాటర్ గండి, నానాపల్లి,ఉక్కాయపల్లి ప్రాంతాలలో వ్యవసాయం మీద ఆధారపడి ఉన్న వారి సంఖ్య ఎక్కువ ఉందన్నారు. 160 సంవత్సరాలుగా ఎన్నడూ లేని విధంగా మైలవరం నుంచి 1.5 లక్షల క్యూసెక్కుల నీరు,పాపాగ్ని నుంచి 1.35 లక్షల క్యూసెక్కుల నీరు, బుగ్గవంక నుంచి 35 వేల క్యూసెక్కుల నీరు చేరడంతో పెన్నా నది ఉప్పొంగడం వల్ల వ్యవసాయ భూముల ప్రాంతాల్లో రైతులు పండించిన పంట పూర్తిగా జలమయమయ్యి, రైతులకు కోలుకోలేని దెబ్బ తగిలింద న్నారు. అన్నదాతలకు అన్ని విధాలుగా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని ఎవరు ఎలాంటి ఆందోళన చెందవద్దని ఆయన పేర్కొన్నారు. అధికారులు, ప్రజలు ఇలాంటి విపత్కర సమయంలో ప్రభుత్వానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ పర్యటనలో కార్పొరేటర్ చెన్నయ్య, నాయకులు జరుగు రాజశేఖర్ రెడ్డి,ఓబుల్ రెడ్డి,భాస్కర్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి,ఓబులేసు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు నగర మేయర్ పొట్లూరు స్రవంతిని అభినందించిన మంత్రి బాలినేని

నెల్లూరు నవంబర్ 23 నెల్లూరు నగర మేయర్ పొట్లూరు స్రవంతిని రాష్ట్ర అటవీ, విద్యుత్ మరియు జిల్లా ఇంఛార్జ్ మంత్రి వర్యులు బాలినేని శ్రీనివాస రెడ్డిని అభినందించారు. తొలుత రాష్ట్ర అటవీ, విద్యుత్ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డిని నెల్లూరు గ్రామీణ నియోజకవర్గ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, సర్వేపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్ మరియు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం ఇంఛార్జ్ కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నూతనంగా నియమితులైన నెల్లూరు మేయర్ పోట్లూరు స్రవంతిని రాష్ట్ర అటవీ, విద్యుత్ మరియు జిల్లా ఇంఛార్జ్ మంత్రి వర్యులు బాలినేని శ్రీనివాస రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు మిద్దె మురళీ కృష్ణా యాదవ్, 19వ డివిజన్ అభివృద్ధి కమిటీ ఛైర్మెన్ మదన్ కుమార్ రెడ్డి, వైసీపీ నాయకులు చింతా ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొండపల్లి లో హై టెన్షన్

విజయవాడ కొండపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద మంగళవారం పోలీసులు భారీగా మొహరించారు. ఒకవైపు అధికార పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో చేరుకుని బారికేడ్ల వద్ద పార్టీ నినాదాలు చేసారు. సోమవారం సీన్ రిపీట్ అవుతుందని ఈ రోజు ఐదు వందలకు పైగా పోలీసులను మోహరించారు. మరో వైపు మున్సిపల్ కార్యాలయం సమీపంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు చేరుకున్నాయి. మున్సిపల్ కార్యాలయం నుండి 100 మీటర్ల దూరం లో బరికేడ్లు మూళ్ళ కంచెను పోలీసులు వేసారు.

# ఆశా వర్కర్ల సమ్మె


విశాఖపట్నం రాష్ట్ర వ్యాప్తంగా వున్న ఆశా వర్కర్లు ని పర్మినెంట్ చేయాలని, పెండింగులో వున్న బకాయిలు తక్షణమే చెల్లించాలని ఆశా వర్కర్లు యూనియన్ నగర అద్యక్షురాలు పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్ లు పరిష్కరించాలని కోరుతూ ఆశా వర్కర్లు జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి "అన్న " అనే పిలుపు ని కోల్పోయారన్నా రు. మార్క్ ల విదానం రద్దు చేయాలని, జాబ్ చార్ట్ ఇవ్వాలన్నారు. కోవిడ్ విపత్కర పరిస్థితి లలో ప్రాణాలు సైతం లెక్క చేయకుండా సేవలు అందించామని గుర్తు చేశారు. పదివేల జీతం పెంచి సంక్షేమ పథకాలు రద్దు చేయడం దారుణమన్నారు. ఈ ధర్నాలో అధిక సంఖ్యలో ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# మెజారిటీ పెరిగిందని మాటతప్పడం సిగ్గుచేటు: అశోక్‌బాబు



అమరావతి: ఆనాడు మెజారిటీ లేదని కౌన్సిల్ రద్దుచేస్తామన్న ప్రభుత్వం.. ఈనాడు వైసీపీ మెజారిటీ పెరిగిందని మాటతప్పడం సిగ్గుచేటని ఎమ్మెల్సీ అశోక్‌బాబు మండిపడ్డారు. కౌన్సిల్ రద్దుచేస్తే నష్టపోయేది ప్రభుత్వమేనని గతంలోనే చెప్పామన్నారు. కౌన్సిల్ రద్దు, ఏర్పాటు అనేది రాష్ట్రాల చేతిలో ఉండదన్నారు. మెజార్టీ పెరిగిందనే కౌన్సిల్ రద్దుపై ప్రభుత్వం వెనకడుగు వేసిందని వ్యాఖ్యానించారు. కేవలం 3 రాజధానుల బిల్లుని తిరిగి ఆమోదించుకోవడానికే ఈ ప్రభుత్వానికి ఇప్పుడు కౌన్సిల్ అవసరం వచ్చిందన్నారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక నిర్ణయాలపై టీడీపీ పోరాడుతుందని చెప్పారు.

# ఏపీలో కొత్తగా 196 కరోనా కేసులు



అమరావతి: రాష్ట్రంలోని కరోనా పరిస్థితులపై అధికారులు ప్రకటన విడుదల చేశారు. ఏపీలో కొత్తగా 196 కరోనా కేసులు నమోదయ్యాయి. కరోనాతో ఒకరు మృతి చెందారు. ఇప్పటివరకు ఏపీలో 20,71,567కి చేరిన కరోనా కేసులు నమోదయ్యాయి. కరోనాతో మొత్తం 14,429 మరణాలు సంభవించాయి. ఏపీలో 2,159 యాక్టివ్ కేసులు ఉన్నాయి. కరోనా నుంచి 20,54,979 మంది రికవరీ చెందారు.

# జగన్‌రెడ్డి ఏలుబడిలో బీసీలకు వంచనే: అచ్చెన్నాయుడు



అమరావతి: జగన్‌రెడ్డి ఏలుబడిలో బీసీలకు వంచనే అని టీడీపీ సీనియర్ నేత అచ్చెన్నాయుడు అన్నారు. స్థానిక సంస్థల్లో 10శాతం రిజర్వేషన్ల కోతతో 16,800 మందికి పదవులు దూరం చేశారని మండిపడ్డారు. బీసీ జనగణన కోరుతూ 2014లోనే టీడీపీ తీర్మానం తీసుకుందని గుర్తుచేశారు. మళ్లీ తీర్మానం పేరుతో బీసీలను జగన్ మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఢిల్లీ చుట్టూ కేసుల కోసం తిరగడం తప్ప బీసీ గణనపై ఒత్తిడి ఎందుకు చేయలేదు? అని ఆయన ప్రశ్నించారు. బీసీ సంక్షేమంపై వైసీపీకి ధైర్యముంటే చర్చకు రావాలన్నారు.

# దశ తిరిగిందనుకుంటే దురదృష్టంగా మారిపోయింది: నారాయణ

తిరుపతి: ఏపీకి దశ తిరిగిందనుకుంటే దురదృష్టంగా మారిపోయిందని సీపీఐ నారాయణ అన్నారు. రాష్ట్రాన్ని శ్మశానంగా మార్చే వరకు వైసీపీ నిద్రపోదన్నారు. చట్టానికి విరుద్ధంగా వెళ్తున్నామని తెలిసే బిల్లును వెనక్కి



తీసుకున్నారని పేర్కొన్నారు. రాజధాని అంశాన్ని మళ్లీ కాలయాపన చేస్తారని చెప్పారు. వైసీపీ తప్పులు చేసి దానికి అంగీకరించడానికి సిద్ధంగా ఉండదని, వైసీపీ ప్రభుత్వ వైఖరి వల్లే నష్టపోతున్నామని మండిపడ్డారు. అభివృద్ధి పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఏపీకి మళ్లీ వాన కష్టాలు

విజయవాడ, నవంబర్ 23, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే కురుస్తున్న భారీ వర్షాలతో జనజీవనం పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో రాయలసీమ, కోస్తాఆంధ్రాలోని పలు ప్రాంతాలు ఇప్పటికే నీటమునిగాయి. జలప్రళయంతో చాలామంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలో వాతావరణ శాఖ మరో మూడు రోజులపాటు ఏపీలో వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఆగ్నేయ బంగాళాఖాతం దాని పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 5 .8 కిలోమీటర్ల ఎత్తులో విస్తరించిఉంది. దీని ప్రభావంతో రాగల 24 గంటలలో నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. ఇది పశ్చిమ వాయవ్య దిశగా ప్రయాణించి శ్రీలంక -తమిళనాడు తీరం వైపునకు ప్రయాణించే అవకాశం ఉంది. మరొక ద్రోణి, నైరుతి బంగాళాఖాతం మధ్య ప్రాంతాల మీదనున్న ఉపరితల ఆవర్తనం నుంచి దక్షిణ తమిళనాడు వరకు, సగటు సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని వాతావరణ శాఖ తెలిపింది. వీటి కారణంగా ఏపీలో మరో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.ఉత్తర కోస్తాఆంధ్ర, యానాం: ఈ రోజు, రేపు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశముంది. ఒకటి లేదా రెండు చోట్ల ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఎల్లుండి తేలికపాటి వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఒకటి లేదా రెండు చోట్ల ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే అవకాశం ఉంది.దక్షిణ కోస్తా ఆంధ్ర: ఈ రోజు, రేపు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఒకటి లేదా రెండు చోట్ల ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఎల్లుండి తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశముంది. ఒకటి లేదా రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.రాయలసీమ: ఈ రోజు, రేపు తేలికపాటి వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఎల్లుండి తేలికపాటి వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఒకటి లేదా రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం మంగళవారం తెలిపింది.

# వరద ముంపు ప్రజల గోడు పట్టించుకోండి..

**పేదల నివసిస్తున్న కాలనీల పట్ల నిర్లక్ష్యం వద్దు..**
**-మునక కాలనీల పరిశీలన, రామరాజు పల్లె సచివాలయం ముట్టడిలో సిపిఐ నగర కార్యదర్శి యన్ వెంకట శివ..**
**-ధర్నాకు సంఘీభావం వ్యక్తం చేసిన టీడీపీ నేత లక్ష్మి రెడ్డి..**

కడప నవంబర్ 23 కడప నగర 48వ డివిజన్ పరిధిలోని అల్లూరి సీతారామరాజు నగర్, చెంచు కాలనీ, ఆచారి కాలని, నంద్యాల నాగిరెడ్డి కాలనీ రామాంజనేయ నగర్ కాలనీవాసులను వరదనీటి మునక నుండి తక్షణమే కాపాడాలని ఇళ్లల్లో నిల్వ నీటిని పారద్రోలాలని సిపిఐ నగర కార్యదర్శి యన్.వెంకట శివ డిమాండ్ చేశారు.మంగళవారం సిపిఐ నాయకులు వరద నీటి మునక ప్రాంతాలను పరిశీలించి ప్రజల అగచాట్లను తెలుసుకొని బాధిత ప్రజానీకంతో రామరాజు పల్లి సచివాలయంను ముట్టడించారు. ప్రభుత్వం ఇచ్చే బియ్యం కాదు ముఖ్యం, వరద నీటి నుండి మమ్మల్ని కాపాడండి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా వెంకట శివ మాట్లాడుతూ ఈ కాలనీలో గత రెండు సంవత్సరాలుగా వరద నీటి ముంపుకు గురవుతున్న రెవెన్యూ, కార్పొరేషన్ ,నగర పాలక వర్గం జనం గోడును పట్టించుకోకపోవడం దారుణమన్నారు. గత ఏడాది నవంబర్ 28వ తేదీన జాయింట్ కలెక్టర్లు గౌతమి, పృద్వి తేజ్ లు ఈ ముంపు ప్రాంతంలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నప్పటికి ఏడాది కాలంగా ఏ ఉపయోగం లేదని విమర్శించారు. ఊటుకూరు చెరువు నుండి వచ్చే వరద నీరు ఇళ్లల్లోకి వచ్చి పాములు వంటి విష పురుగులతో, ఆస్తి నష్టం తో బాధిత జనం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురికి నీటితో కాళ్ళ పగుళ్ళతో జనం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. టైర్ ట్యూబ్ లతో పిల్లలు, ముసలివాళ్ళు రాకపోకలు సాగిస్తున్నారు.ఈ కాలనీలలో వరద నీరు బయటకు పోవుటకు సక్రమంగా నీటి, మురుగు, కాలువలు లేక ఇళ్ల మధ్య రోడ్ల లో నిలిచి దోమలకు, విషపురుగు లకు నిలయంగా మారుతుండటం దురదృష్టకరమన్నారు. ఈ కాలనీలకు పైన ఉన్న ఊటుకూరు చెరువు నుండి వచ్చు వరద నీటిని చౌటపల్లి రైల్వే క్రాసింగ్ నుండి రైలు కట్ట వెంబడి రాళ్ల వంక వరకు పెద్ద కాలువ ను నిర్మిస్తే ఈ కాలనీలను ముంపు బారినుండి కాపాడుకోవచ్చన్నారు. ఇళ్లల్లో వీధిలో ఉన్న ఈ మురికి జలాన్ని మోటార్లతో ,జెసిబి కాలువ పనులతో వరద నీటిని వెంటనే పారద్రోలాలన్నారు.

వరద సహాయక చర్యలను ముమ్మరం చేయాలని డిమాండ్ చేశారు. టిడిపి జిల్లా నాయకులు లక్ష్మి రెడ్డి, జమలయ్య తదితరులు ధర్నాకు సంఘీభావంగా విచ్చేసి ప్రజల వరద నీటి ముంపు సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. కడప తహసిల్దార్ శివరామిరెడ్డి ధర్నా వద్దకు విచ్చేసి వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు తాలూకా ఎస్ ఐ లు హుస్సేన్ రామకృష్ణ తదితర పోలీసులు బాధిత ప్రజలకు న్యాయం జరిగేందుకు దోహదపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు సావంత్ సుధాకర్, మునయ్య, మనోహర్ రెడ్డి, మద్దిలేటి, పగడపూల మల్లికార్జున, భాగ్యలక్ష్మి, శంకర్ నాయక్, అంకుశం నాయకులు శివ నాగేంద్ర, కృష్ణ, వెంకటేష్, భాష తిరుపాల్ ,సత్తార్ స్థానికులు కుమారి, లక్ష్మీదేవి, సుబ్బరాయుడు ,లక్ష్మయ్య, బాలాజీ రెడ్డి, భాస్కర్ రెడ్డి, బాధిత మహిళలు వృద్ధులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీ కడుపుతో రోజూ 1 టేబుల్ స్పూన్ నువ్వులు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు! వాటి పోషక విలువలు తెలిస్తే ఆశ్చర్యం



నువ్వులు రోజువారీ వంటలో చేర్చబడే అతి చిన్న గింజలు. ఈ నువ్వులు తెలుపు మరియు నలుపు వంటి రెండు రంగులలో లభిస్తాయి. ఈ నువ్వులు ఆసియాలోని ఆహార పదార్థాలలో టాప్ ఫ్లేవర్‌కి జోడించబడతాయి. సరే, మనం ఆహారంలో చేర్చుకునే నువ్వులు మన శరీరానికి మంచిదా? అవును, నువ్వులు అనేక ప్రయోజనాలను కలిగి ఉన్నాయి. కొన్ని తరాల నుండీ భారతీయ వంటిళ్ళలో నువ్వుల్ని బాగా వాడుతూ ఉన్నారు. నువ్వుల పొడి, నువ్వులుండలు మనకి తెలిసినవే. ఇవే కాక రకరకాల వంటల్లో కూడా కాసిని నువ్వులు వేస్తే వచ్చే రుచే వేరు. ఆయుర్వేదంలో కూడా నువ్వులకి ప్రత్యేక స్థానముంది. ఈ చిన్న గింజలో విటమిన్లు మరియు ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. కాబట్టి ఇది ప్రపంచంలోని అత్యంత ఆరోగ్యకరమైన ఆహారాలలో ఒకటి. ఈ చిన్న నువ్వులను కొద్దిగా వేయించి ఆహారంలో చేర్చుకుంటే ఆహారం చాలా రుచిగా ఉంటుంది. దీన్ని పచ్చిగా కూడా తినవచ్చు. నల్ల నువ్వుల కంటే తెల్ల నువ్వులలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. కానీ తెల్ల నువ్వుల కంటే నల్ల నువ్వులు మంచి సువాసనను కలిగి ఉంటాయి మరియు తెల్ల నువ్వుల కంటే నల్ల నువ్వులలో కాల్షియం 60% పుష్కలంగా ఉంటుంది. నువ్వుల ముఖ్యమైన నూనెలో ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్స్, ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు మరియు డైటరీ ఫైబర్ వంటి ఫైటోన్యూట్రియెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఈ నువ్వులను రోజూ తింటే ఎలాంటి లాభాలు కలుగుతాయో ఇప్పుడు చూద్దాం. అధిక ప్రోటీన్ అధిక ప్రోటీన్ నువ్వుల గింజల్లో డైటరీ ప్రోటీన్‌తో పాటు నాణ్యమైన అమైనో ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల ప్రోటీన్ డైట్ పాటించే వారికి ఇది బెస్ట్ ఫుడ్. దీని కోసం మీరు సలాడ్లు, నూడుల్స్ మరియు ఇతర ఆహార పదార్థాలపై ఈ నువ్వులను చల్లుకోవచ్చు. కాకపోతే రోజూ ఒక చెంచా నువ్వులు తినండి. కుడివైపు తలనొప్పికి కారణాలు ఏంటో మీకు తెలుసా?కుడివైపు తలనొప్పికి కారణాలు ఏంటో మీకు తెలుసా? మధుమేహం మధుమేహం నువ్వులలో మెగ్నీషియం మరియు ఇతర పోషకాలు పుష్కలంగా ఉంటాయి. నువ్వులు లేదా నువ్వుల నూనె మధుమేహాన్ని నివారిస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది హైపర్‌సెన్సిటివిటీ మధుమేహం ఉన్నవారి శరీరంలోకి ప్లాస్మా గ్లూకోజ్‌ని తీసుకోవడాన్ని కూడా ప్రోత్సహిస్తుంది. పుట్టబోయే బిడ్డ 'తెలివి'గా ఉండాలా? ఇలాంటి ఆహారాలు తినండిపుట్టబోయే బిడ్డ 'తెలివి'గా ఉండాలా? ఇలాంటి ఆహారాలు తినండి రక్తపోటు రక్తపోటు నువ్వులు మరియు మధుమేహంపై చేసిన అధ్యయనాలు కూడా ఈ నువ్వులు రక్తపోటును తగ్గించడంలో సహాయపడతాయని తేలింది. ఎందుకంటే నువ్వుల్లో మెగ్నీషియం ఎక్కువగా ఉంటుంది. రక్తపోటును తగ్గించడంలో సహాయపడే ప్రధాన పోషకం ఇది. శారీరక సంబంధం తర్వాత స్త్రీ లో కలిగే ఈ నొప్పిని చిన్నచూపు చూడకూడదు..శారీరక సంబంధం తర్వాత స్త్రీ లో కలిగే ఈ నొప్పిని చిన్నచూపు చూడకూడదు.. కొలెస్ట్రాల్ కొలెస్ట్రాల్ నువ్వులు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. ఎందుకంటే ఇందులోని ఫైటోస్టెరాల్స్ కొలెస్ట్రాల్ ఉత్పత్తిని నిరోధిస్తాయి. ముఖ్యంగా నల్ల నువ్వులలో ఫైటోస్టెరాల్స్ ఎక్కువగా ఉంటాయి. కాబట్టి కొలెస్ట్రాల్ సమస్య ఉన్నవారు నల్ల నువ్వులు తినడం చాలా మంచిది. జీర్ణక్రియ జీర్ణక్రియ నువ్వులలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. అందుచేత రోజూ ఒక చెంచా నువ్వులను తినడం వల్ల పేగులు సజావుగా సాగి, జీర్ణ సమస్యలు తొలగిపోయి పేగుల్లోని వ్యర్థ పదార్థాలు సక్రమంగా బయటకు వెళ్లిపోతాయి. ఆరోగ్యకరమైన చర్మం ఆరోగ్యకరమైన చర్మం నువ్వులలో జింక్ ఎక్కువగా ఉంటుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయపడుతుంది, చర్మం స్థితిస్థాపకతను ఇస్తుంది మరియు ప్రభావిత చర్మ కణజాలాలను పునరుత్పత్తి చేయడంలో సహాయపడుతుంది. కాబట్టి మీ చర్మం అందంగా మరియు ఆరోగ్యంగా ఉండాలంటే, మీ రోజువారీ ఆహారంలో నువ్వులు లేదా నువ్వుల నూనెను చేర్చుకోండి. ఇది చర్మ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యం గుండె ఆరోగ్యం నువ్వుల నూనె గుండె ఆరోగ్యానికి సహాయపడుతుంది. యాంటీ ఆక్సిడెంట్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కలిగిన నువ్వులు ధమనులలో అడ్డంకులు ఏర్పడకుండా నిరోధించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. క్యాన్సర్ క్యాన్సర్ నువ్వులలో ఫైటిక్ యాసిడ్, మెగ్నీషియం మరియు ఫైటోస్టెరాల్స్ వంటి క్యాన్సర్ నిరోధక లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. కాబట్టి దీన్ని రోజూ తింటే క్యాన్సర్ బారిన పడే ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. డిప్రెషన్ మరియు టెన్షన్ డిప్రెషన్ మరియు టెన్షన్ నువ్వులలో మెగ్నీషియం మరియు కాల్షియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి, ఇవి ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. ఇందులో థయామిన్ మరియు ట్రిప్టోఫాన్ వంటి మనశ్శాంతిని పెంచే విటమిన్లు కూడా ఉన్నాయి, ఇవి సెరోటోనిన్ ఉత్పత్తికి సహాయపడతాయి, శారీరక నొప్పి, ఒత్తిడి మరియు నిరాశ నుండి ఉపశమనం పొందుతాయి మరియు మంచి నిద్రను పొందడంలో సహాయపడతాయి. రక్తహీనత రక్తహీనత తెల్ల నువ్వుల కంటే నల్ల నువ్వులలో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఐరన్ లోపం వల్ల వచ్చే రక్తహీనత నుండి త్వరగా బయటపడాలంటే రోజూ నువ్వులను తినండి. ఆటెం నష్టం ఆటెం నష్టం రేడియేషన్ వల్ల కలిగే ఆటెం దెబ్బతినకుండా కాపాడే నువ్వులు నువ్వులను కలిగి ఉన్నాయని ఒక అధ్యయనం కనుగొంది. కాబట్టి రోజూ 1 స్పూన్ నువ్వులను ఖాళీ కడుపుతో తినడం అలవాటు చేసుకోండి. ఆర్థరైటిస్ ఆర్థరైటిస్ ప్రస్తుతం చాలా మంది కీళ్లనొప్పులతో బాధపడుతున్నారు. రోజూ నువ్వులు తింటే మంచిది. ఎందుకంటే ఇందులో ఉండే అదనపు కాపర్ కీళ్లనొప్పుల సమస్య నుంచి ఉపశమనం కలిగిస్తుంది మరియు ఎముకలు, కీళ్లు మరియు రక్తనాళాలను బలోపేతం చేస్తుంది.

# వెబ్ సిరీస్ పై ఆసక్తి చూపుతున్న యంగ్ హీరో



ఓటీటీ మార్కెట్ విపరీతంగా పెరిగిన ఈ సమయంలో బాలీవుడ్.. టాలీవుడ్.. కోలీవుడ్ అనే తేడా లేకుండా అన్ని ఇండస్ట్రీల హీరోలు వెబ్ సిరీస్ లను చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. యంగ్ హీరోలు మరియు కొత్త వారికి ఓటీటీ ప్లాట్ ఫామ్ చాలా మంది అవకాశంగా నిలిచింది. కమర్షియల్ సినిమాలు థియేటర్ లో ఆడతాయి. కాని ప్రయోగాత్మకంగా ఏదైనా సినిమా చేయాలంటే మాత్రం ఓటీటీ వైపు అడుగులు పడుతున్నాయి. ఓటీటీ లో సినిమాలు విడుదల అయితే మంచి లాభాలు కూడా వస్తున్నాయని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. యంగ్ హీరో నితిన్ వరుసగా సినిమాలు చేస్తున్నాడు. ఆయన ఓటీటీ కోసం సినిమా లేదా వెబ్ సిరీస్ ను చేయాలని భావిస్తున్నట్లుగా తెలుస్తోంది.నితిన్ ప్రస్తుతం మాచర్ల నియోజక వర్గం అనే సినిమాను చేస్తున్నాడు. ఆ సినిమా చిత్రీకరణ స్పీడ్ గా జరుగుతోంది. ఇదే సమయంలో ఆయన మంచి కథల కోసం ఎదురు చూస్తున్నట్లుగా చెప్పుకొచ్చాడు. ఓటీటీ కి తగ్గట్లుగా మంచి కథలు ఉన్నా కూడా తాను నటించేందుకు సిద్దంగా ఉన్నట్లుగా సన్నిహితుల వద్ద చెబుతున్నాడట. వెబ్ సిరీస్ ల్లో మాత్రమే కాకుండా వెబ్ మూవీస్ లో కూడా ఆయన నటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. మంచి పాత్రతో వస్తే ఎలాంంటి కథకు అయినా ఓకే అన్నట్లుగా నితిన్ రచయితల వద్ద చెబుతున్నాడట.వెబ్ సిరీస్ లేదా వెబ్ మూవీస్ ను తానే స్వయంగా నిర్మించేందుకు కూడా ఓకే అంటున్నాడు. మొత్తానికి ఈ యంగ్ హీరో తీసుకున్న ఈ నిర్ణయాన్ని అభినందించాల్సిందే. ప్రస్తుతం కాలం ఓటీటీ వైపులు అడుగులు వేస్తుంది. కనుక మనం కూడా అటుగా అడుగులు వేయడం మంచిదే అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు. వెబ్ సిరీస్ లకు పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో హాలీవుడ్ స్టార్స్ భారీ ఎత్తున వెబ్ సిరీస్ ల్లో నటిస్తున్న ఈ సమయంలో మన స్టార్స్ కూడా అటు వైపు అడుగులు వేస్తున్నారు. ముందు ముందు సినిమాల కంటే ఓటీటీ మార్కెట్ ఎక్కువ అవుతుందని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అందుకే నితిన్ వంటి యంగ్ స్టార్స్ ఓటీటీ కంటెంట్ ను ఇప్పటి నుండే చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.

# బాలీవుడ్ స్టార్ కు ధీటుగా 'కన్నడ బాహుబలి' నిలబడగలడా..?

యావత్ సినీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న పాన్ ఇండియా చిత్రాల్లో "కేజీయఫ్: చాప్టర్ 2" ఒకటి. భారీ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అప్పుడెప్పుడో రిలీజ్ అవ్వాల్సిన ఈ సినిమా కరోనా కారణంగా వాయిదా పడింది. ఫైనల్ గా 2022 ఏప్రిల్ 14న ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. దీని కోసం ప్రభాస్ 'సలార్' సినిమాని కూడా పోస్ట్ పోన్ చేశారు. అయితే ఇప్పుడు బాలీవుడ్ నుంచి గట్టి పోటీ ఎదురవుతోంది.బాలీవుడ్ స్టార్ హీరో ఆమీర్ ఖాన్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ "లాల్ సింగ్ చద్దా". కరీనా కపూర్ హీరోయిన్ గా కనిపించనున్న ఈ చిత్రంలో టాలీవుడ్ యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య కీలక పాత్ర పోషిస్తున్నారు. ముందుగా క్రిస్మస్ సీజన్ లో రిలీజ్ చేయాలని ప్లాన్ చేసిన ఈ చిత్రాన్ని ఫిబ్రవరి వాలెంటైన్స్ వీక్ కు వాయిదా వేశారు. అయితే ఫిబ్రవరి నుంచి వచ్చే ఏడాది ఏప్రిల్ 14వ తేదీకి షిఫ్ట్ చేస్తున్నట్లు మేకర్స్ ఇటీవలే ప్రకటించారు. దీంతో 'కేజీయఫ్ 2' 'లాల్ సింగ్ చద్దా' మధ్య గట్టి పోటీ ఏర్పడే పరిస్థితి వచ్చింది.అమీర్ ఖాన్ బాక్సాఫీస్ స్టామినా ఏంటో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. 'బాహుబలి 2' సినిమాకు ముందు ఇండియాలోనే అత్యధిక వసూళ్లు రాబట్టిన సినిమా అమీర్ దే. ఇప్పుడు 'లాల్ సింగ్' తో మరోసారి తన సత్తా ఏంటో చూపించడానికి రెడీ అవుతున్నారు. ఈసారి సౌత్ మార్కెట్ కోసం నాగచైతన్య ను జత చేర్చుకున్నారు. అందులోనూ తన మాజీ భార్యతో కలిసి నిర్మిస్తున్న సొంత సినిమా కావడంతో చాలా కేర్ తీసుకుంటున్నారు. అందుకే అమీర్ ఖాన్ ను 'కేజీయఫ్ 2' తట్టుకోగలదా అనే కామెంట్స్ వస్తున్నాయి.కన్నడ రాకింగ్ స్టార్ యష్ - డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో వచ్చిన 'కేజీయఫ్' సినిమా హిందీ మార్కెట్ లోనూ సత్తా చాటింది. బాలీవుడ్ సినిమాలకు ధీటుగా వసూళ్ళు రాబట్టింది. అప్పుడు దీనికి పోటీగా బాలీవుడ్ సూపర్ స్టార్ షారుఖ్ ఖాన్ నటించిన 'జీరో' సినిమా రిలీజ్ అయింది. అయితే కన్నడ బాహుబలి ముందు బాద్ షా సినిమా చతికిలిపడింది. ఈసారి చాప్టర్-2 కు పోటీగా అమీర్ ఖాన్ సినిమా వస్తోంది. రెండూ పాన్ ఇండియా సినిమాలే కావడం గమనార్హం. అందుకే ఈసారి సమ్మర్ వార్ ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది.'లాల్ సింగ్ చద్దా' సినిమాని అన్ని భాషల్లోనూ అమీర్ ఖాన్ ఒక్కరే తన భుజస్కంధాల మీద మోసుకెళ్లగలరు. ఇప్పుడు ఆయనకు టాలీవుడ్ నుంచి నాగచైతన్య సపోర్ట్ కూడా ఉంది. 'ఐఉఈ 2' కి బాలీవుడ్ నుంచి సంజయ్ దత్ - రవీనా టండన్ వంటి స్టార్స్ మద్దతు ఉంది. వీరికి ఏదైనా బిగ్ స్టూడియో లేదా ఫిల్మ్ మేకర్ కలిస్తే ఉత్తరాది మార్కెట్ లో యష్ సినిమా గట్టిగా ప్రభావం చూపించడానికి అవకాశం ఉంటుంది. జనవరి 8న యష్ పుట్టినరోజు సందర్భంగా సినిమా ప్రమోషన్స్ తిరిగి ప్రారంభించడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. మరి ఈ రెండు సినిమాల్లో ఏవి ప్రేక్షకాదరణ పొందుతాయో చూడాలి.




# చిరుతో యంగ్ బ్యూటీ... వార్త నిజమవుతుందా.... ?

మెగాస్టార్ చిరంజీవిది నాలుగు పదులు దాటిన సినీ కెరీర్. ఆయన 1977 నుంచి నటిస్తూనే ఉన్నారు. మధ్యలో రాజకీయాల్లోకి వెళ్ళి కొంత విరామం ప్రకటించినా రీ ఎంట్రీ తరువాత ఒక్కసారిగా జోరు పెంచేశారు. ఆయన చేతిలో ఇపుడు ఉన్న సినిమాల లిస్ట్ చూస్తే యంగ్ హీరోలు కూడా కలవరపడాల్సిందే.



చిరంజీవి అంటే ఒకపుడు ఏడాదికి ఎనిమిది నుంచి పది సినిమాలు చేశారు. అందుకే ఇపుడు ఆయన నూటాభై సినిమాలు సునాయాసంగా పూర్తి చేసి ఈ జనరేషన్ లో టాలీవుడ్ లో తనకు సాటి లేదని నిరూపించుకున్నారు. ఇక 2022లో ఆయన మూడు సినిమాలను థియేటర్లలోకి తేబోతున్నారని టాక్.అయితే ఆయన నాటౌట్ అంటూ అలాగే దూసుకుపోతున్నారు. చిరంజీవి ఆచార్య మూవీని కంప్లీట్ చేసి కొత్త సినిమాల షూటింగ్స్ మొదలెట్టేశారు. ఇక ఇదే వరసలో 2023లో కూడా చిరంజీవి డైరీ ఫుల్ కంప్లీట్ అంటున్నారు. చిరంజీవి యువ దర్శకులకు కూడా చాన్స్ ఇస్తున్నారు. ఇపుడు భీష్మ ఫేమ్ డైరెక్టర్ వెంకట్ కుడుముల డైరెక్షన్ లో చిరంజీవి ఒక సినిమా చేయడానికి పచ్చ జెండా ఊపేశారని అంటున్నారు. ఈ మేరకు వెంకట్ కుడుముల చెప్పిన స్టోరీ లైన్ చిరుకు బాగా నచ్చిందట.సరే ఆ సంగతి అలా పక్కన పెడితే ఈ మూవీలో హీరోయిన్ ఎవరంటే రష్మిక అంటున్నారు. ఇది నిజంగా ఆసక్తికరమైన న్యూస్ గానే చూడాలి. అయితే వెంకట్ కుడుముల తీసిన రెండు సినిమాల్లో కూడా రష్మికే హీరోయిన్. అసలు ఆమెను ఆయన చలో మూవీ ద్వారా టాలీవుడ్ కి పరిచయం చేశారు. భీష్మ మూవీ కూడా సూపర్ హిట్. దాంతో వెంకట్ కుడుముల మూవీ అంటే రష్మిక నో చెప్పే చాన్స్ లేదని అంటున్నారు. అయితే ఇక్కడ హీరో మెగాస్టార్. మరి ఆయన పక్కన రష్మిక అన్న వార్తలే సంచలనం అవుతున్నాయి. వచ్చే ఏడాది ద్వితీయార్ధం లో ఈ మూవీ సెట్స్ మీదకు వచ్చే చాన్స్ ఉంది. మరి అప్పటికి కూడా ఇవే వార్తలు వినిపించినా ఇదే నిజమైనా కూడా దాని కంటే పెద్ద సంచలనం వేరేది ఉండబోదు. మొత్తానికి మెగాస్టార్ పక్కన రష్మిక నటిస్తే ఆ మూవీ విషయంలో ఒక్కసారిగా హైప్ క్రియేట్ కావడం ఖాయమే.

# '1055 రోజులైంది.. కచ్చితంగా సెంచరీ కొడతా'

టీమిండియా టెస్టు స్పెషలిస్ట్ చతేశ్వర్ పుజారా సెంచరీ చేసి 1055 రోజులైంది. 2019 జనవరిలో ఆస్ట్రేలియాతో సిడ్నీ వేదికగా జరిగిన టెస్టు మ్యాచ్‌లో పుజారా (193 పరుగులు) ఆఖరిసారి సెంచరీ నమోదు చేశాడు. అప్పటినుంచి టీమిండియా ఆడిన 22 టెస్టుల్లో ఒక్క సెంచరీ కూడా చేయలేదు. తాజాగా నవంబర్ 25 నుంచి కివీస్ తొలి టెస్టు నేపథ్యంలో ఈసారి కచ్చితంగా సెంచరీ కొడతానని ధీమా వ్యక్తం చేశాడు. తొలి టెస్టు సందర్భంగా పుజారా మీడియాతో సుదీర్ఘంగా మాట్లాడాడు."నా టెస్టు కెరీర్‌లో సెంచరీకి ఇంత సమయం తీసుకోవడం ఇదే తొలిసారి. ఈ మధ్యన ఆడిన మ్యాచ్‌ల్లో 50-60 పరుగులు సాధిస్తున్నాను. ఈసారి కచ్చితంగా సెంచరీ కొట్టేందుకు ప్రయత్నిస్తా. కివీస్‌తో టెస్టు సిరీస్ స్వదేశంలో ఆడనుండడం సానుకూలాంశం మారింది. పిచ్ పరిస్థితులు మనకు అనుకూలంగా ఉంటాయి. ఒక్క మంచి ఇన్నింగ్స్‌తో నిలబడితే చాలు. ఇక బ్యాటింగ్ టెక్నిక్‌లో పెద్దగా మార్పులు ఏం లేవు. ఇన్నింగ్స్‌ను భయంతో ఆడకూడదని నిర్ణయించుకున్నా.ఇక రహానే విషయంలోనూ ఇలాంటి పరిస్థితులే ఉన్నాయి. ప్రతీ ఆటగాడికి గడ్డుకాలం అనేది కచ్చితంగా ఉంటుంది. రహానే ఎంత గొప్ప ఆటగాడనేది ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. రహానే ఆటలో ప్రస్తుతం ఎత్తుపల్లాలు ఉన్నాయి. కానీ అతనిపై నాకు నమ్మకముంది. అతని కష్టపడే తత్వమే పరుగులు వచ్చేలా చేస్తాయి. రహానే ఫామ్‌లోకి రావడానికి ఒక్క ఇన్నింగ్స్ చాలు. ఒక్కసారి లయ అందుకున్నాడంటే వెనుదిరిగి చూడనవసరం లేదు." అంటూ చెప్పుకొచ్చాడు.ఇక పుజారా 2019- 2021 మధ్య కాలంలో టెస్టులో 9 అర్థసెంచరీలు చేయగా.. అందులో ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌పై టీమిండియా సిరీస్‌లు నెగ్గడం విశేషం. ఓవరాల్‌గా ఇప్పటివరకు పుజారా టీమిండియా తరపున 90 టెస్టుల్లో 6494 పరుగులు చేయగా.. ఇందులో 18 సెంచరీలు.. 31 అర్థసెంచరీలు ఉన్నాయి.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**